
ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

బుధవారం 07, జూన్ 2023 | 16 పేజీలు


# 15న ఖమ్మంకు అమిత్ షా !

## బీజేపీ అగ్రనేత పర్యటనపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి

ఖమ్మం, ప్రభాతవార్త
ఈ నెల 15న బీజేపీ అగ్రనేత అమిత్ షా ఖమ్మంలో పర్యటించనున్నట్లు సమాచారం. తెలంగాణలో ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ అన్ని పార్టీలు ఉరుకులు పరుగులు పెడుతున్నాయి.



దీంతో అన్ని హంగులు ఉన్న బీజేపీ అందుకు తగ్గట్లుగానే ప్రణాళికలు రూపొందిస్తుంది. దీనిలో భాగంగానే పార్టీ 2లో...







# తెలంగాణలో పారిశ్రామిక..
# ప్రగతి ఉత్సవం

## మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

- దశాబ్ది ఉత్సవాలలో పరిశ్రమల దినోత్సవం చేసుకోవడం సంతోషకరం
- తెలంగాణ వచ్చిన 9 ఏళ్లలో 23వేలకు పైగా కొత్తపరిశ్రమలు, 17లక్షలమందికి పైగా యువతకు ఉపాధి : పువ్వాడ



9వ పేజీలో...








2వ పేజీలో...

## సర్వేనంబర్ 999 భూమి విషయంలో..
# రెవెన్యూ అధికారుల జోక్యం

- భూమిలోకి వెళ్లవద్దంటూ బెదిరింపులు
- సుమారు రెండు నెలలు గడిచినా నో రెవెన్యూ ఎంక్వైరీ
- అసైన్డ్ భూముల్లో ఎన్నో కబ్జాలు అయినా స్పందించని రెవెన్యూ యంత్రాంగం

పాల్వంచ, ప్రభాతవార్త:
పాల్వంచ మండలం బంగారు జాల గ్రామంలో బాడిశ ధర్మయ్య ఆధ్వర్యంలో భూ బాధితుల పక్షాన ఈ సందర్భంగా మాట్లాడుతూ... పాల్వంచ రెవెన్యూ పరిధిలో తాటి వెంకటప్రసాద్ పేరా 999/156,


















## 11న జరిగే గ్రూప్ - I పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు

- అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి
- అవకత వకలకు పాల్పడితే కఠిన చర్యలు
సమీక్షా సమావేశంలో కలెక్టర్ వీపీ. గౌతమ్

2వ పేజీలో...




## సర్వే నంబర్ 999 భూమి విషయంలో రెవెన్యూ అధికారుల జోక్యం

(మొదటి పేజీ తరువాయి..)

విస్తీర్ణం 5 ఎకరాలు, తాటి రాములు పేరా 999/157, విస్తీర్ణం 5 ఎకరాల భూమి ఉందని, ఈ భూమిని స్వాతంత్ర్యం పూర్వం నుంచి వారి తాత ముత్తాల నుంచి సాగు చేస్తున్నారు. కానీ బంగారుజాలకు చెందిన ఎల్లబోయిన ఎర్రమ్మ, తాటి అమ్మక్క, తాటి వెంకటేష్, మరికొందరు సీతారామిరెడ్డితో కుమ్మక్కై మా భూమిలోకి హద్దులు చూపించి కబ్జా అయ్యేలా గురిచేసి మరలా మాతో చేతులు కలిపి తెలంగాణ హైకోర్టును ఆశ్రయించి గెలివాక మరలా సీతారామరెడ్డికి అమ్ముడు పోయి మా పైనే తప్పుడు కేసులు పెట్టారు. మేము అనేక సంవత్సరాలుగా పాల్వంచ రెవెన్యూ ఆఫీస్, జిల్లా కలెక్టరన ఆఫీస్ చుట్టు తిరుగుతున్నా ఎన్నో సార్లు ఫిర్యాదులు ఇచ్చినా పట్టించుకోని రెవెన్యూ యంత్రాంగం, పేదవాళ్ల పొట్టగొడుతూ కబ్జాదారులకు సపోర్టు చేస్తున్న రెవెన్యూ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బంగారుజాల కన్వీనర్ బాడిశ ధర్మయ్య డిమాండ్ చేశారు. అదే విధంగా సర్వే నంబర్ 999ను పోడి సర్వే చేయకుండా ఎలా హద్దులు నిర్ణయిస్తారని ప్రశ్నించడం జరిగింది. ఎవరు హద్దులు ఎక్కడ అని రెవెన్యూ అధికారులు ఎందుకు నిర్వహించలేక పోతున్నారు అని ఈ సందర్భంగా ధర్మయ్య ప్రశ్నించగా జరిగింది. భూ కబ్జాదారులు మమ్మల్ని మోసం చేసిన వారు ఫిర్యాదు చేస్తే మాత్రం మాకు తెలియకుండానే కేసులు నమోదు చేసి మాపై దాడి చేసినప్పుడు మేము ఫిర్యాదు చేసినా ఇంత వరకు ఎఫ్ఐఆర్ కూడా చేలయేదు. కనీసం పాల్వంచ తహసీల్దార్ కార్యాలయానికి రెవెన్యూ విచారణ కోసం కూడా లెటర్ పంపలేదు. దీన్ని బట్టి ప్రతీ ఒక్కరు గమనించలరని, ఎవరికి న్యాయం జరుగుతుందో గమనించాలని కోరుతున్నాం. పాల్వంచ రెవెన్యూ కార్యాలయంలో కొందరికే న్యాయం తప్ప అందరికీ న్యాయం జరగట్లేదని ఈ సందర్భంగా ధర్మయ్య మాట్లాడుతూ వాపోయారు. కావున ఇకనైనా జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ స్పందించి భూ కబ్జాదారులపై చట్టపరమైన చర్యలు తీసుకొని భూ బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాడిశ ధర్మయ్య, తాటి రాములు, తాటి వెంకటరమణ, తాటి వెంకటప్రసాదలు పాల్గొన్నారు.



## ఐడిఓసిలో సోలార్ పవర్ ప్లాంట్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పువ్వాడ

-రూ.17లక్షలతో నిర్మించిన సెక్యూరిటీ రూం ప్రారంభోత్సవం

ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త :



ఖమ్మం జిల్లా సమీకృత కార్యాలయం నందు రూ.17లక్షలతో నిర్మించిన సెక్యూరిటీ రూంను రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రారంభించారు. కలెక్టరేట్ ప్రాంగణంలో రూ.1కోటి 78వేలతో నిర్మించనున్న పార్కింగ్‌షెడ్‌తో పాటు ఇందన వనరుల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్మించనున్న 100 కిలో వాట్స్ సోలార్ పవర్ ప్లాంట్ నిర్మాణ పనులకు రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తాతా మధు, విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, మేయర్ పునుకొల్లు నీరజ, జెడ్పి చైర్మన్ లింగాల కమల్‌రాజ్, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహరా, సుడా చైర్మన్ విజయ్‌కుమార్, జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్, అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, ట్రైనీ కలెక్టర్ రాధికా గుప్తా, వివి పాలెం సర్పంచ్ రవెళ్ళ మాధవి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 11న జరిగే గ్రూప్ - I పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు

-అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

-అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు

సమీక్షా సమావేశంలో కలెక్టర్ వీపి. గౌతమ్




ఖమ్మం, జూన్ 6, ప్రభాతవార్త:

ఈనెల 11న నిర్వహించనున్న గ్రూప్ -1 పరీక్షలపై అధికారులు వారి వారి విధుల నిర్వహణపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎక్కడా ఏ చిన్న పొరపాటు కూడా జరగకుండా అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ వీపి. గౌతమ్ అన్నారు. మంగళవారం ఐడిఓసి సమావేశ మందిరంలో చీఫ్ సూపరింటెండెంట్లు , లైజన్ , అసిస్టెంట్ లైజన్ అధికారులకు పరీక్షల నిర్వహణపై కలెక్టర్ గౌతమ్ మార్గ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటి వరకు ఎన్నో పరీక్షలు నిర్వహించిన అనుభవం ఉన్నప్పటికీ ప్రతి పరీక్షను మొదటి పరీక్షగా భావించి, ఎప్పటికప్పుడు నిబంధనలు ప్రకారం సజావుగా జరిగేలా చూడాలన్నారు. గోడ గడియారాలకు అనుమతి లేదని, ప్రతి అరగంటకు ఒక సారి బెల్ కొట్టాలని అన్నారు. ఇన్విజిలేటర్లు , ప్రెస్కింగ్ బాధ్యులు, టాయిలెట్, తాగునీటి బాధ్యుల జాబితా సమర్పించాలన్నారు. మెటల్ డిటెక్టర్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్ష గదులలో, చీఫ్ సూపరింటెండెంట్ గదిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. టాయిలెట్ సైన్ బోర్డులు, పరీక్ష కేంద్రం లే అవుట్ మ్యాప్‌లు ప్రదర్శించాలన్నారు. ఉదయం 9. గంటల లోగా అభ్యర్థులు పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని, పరీక్షా సమయం మధ్యాహ్నం 1. గంట వ రకు అభ్యర్థులు బయటకు వెళ్లేందుకు అనుమతించవద్దని అన్నారు. అభ్యర్థులు హాల్ టికెట్లను డౌన్ లోడ్ చేసుకోవాలన్నారు. అభ్యర్థులు ఒక రోజు ముందుగా పరీక్షా కేంద్రాన్ని చూసుకోవాలన్నారు. పరీక్షా కేంద్రానికి కేవలం చెప్పులతోనే రావాలని సూచించారు. జిల్లాలో 17,366 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నట్లు తెలిపారు. ఇందు కోసం 50 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 11 రూట్లు ఏర్పాటు చేసి పరీక్ష నిర్వహణకు పటిష్ట చర్యలుచేసినట్లు తెలిపారు. అభ్యర్థుల సౌకర్యం కోసం ప్రత్యేక బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాలలో డెస్క్, బెంచీలు, త్రాగునీరు తదితర మౌలిక వసతుల ఏర్పాట్లు చూడాలన్నారు. విద్యుత్ సరఫరాకు ఆటంకం లేకుండా చూడాలన్నారు.వేసవి దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులతో పరీక్ష కేంద్రాల వద్ద వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతించవద్దని సూచించారు. ఈ సమావేశంలో అధనపను కలెక్టర్ మధు సుధన రావు, శిక్షణా సహాయ కలెక్టర్ రాధిక గుప్తా, డిఆర్ఓ శిరీష, లైజన్ అధికారులు, లైజన్, అసిస్టెంట్లు , చీఫ్ సూపరింటెండెంట్లు పాల్గొన్నారు.



## 15న ఖమ్మంకు అమిత్ షా!

(మొదటి పేజీ తరువాయి..)

అగ్ర నేతలు అమిత్ షా ఈ నెల 15న ఖమ్మంకు రానుండగా, 25న బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా నాగార్‌కర్నూల్‌లో జరిగే మహాజన సంపర్క్ అభియాన్‌లో పాల్గొననున్నట్లు తెలిసింది. బీజేపీని రాష్ట్రంలో అధికారంలోకి తీసుకు రావాలని పార్టీ అధిష్టానం నాయకుల మధ్య సమన్వయం చేస్తూనే ప్రజల మధ్యకు వెళ్లాలని ఆ పార్టీ భావిస్తుంది. అందులో భాగంగానే అమిత్ షా వస్తున్నారని సమాచారం.

## అపరిశుభ్రంగా సీతవాగు..

-సీతమ్మనారచీరల ప్రదేశంలో అపరిశుభ్రత

-వ్యర్థ పదార్థాలు, ప్లాస్టిక్ బాటిల్స్‌తో సీతమ్మనారచీరల ప్రదేశం

-పట్టించుకోని దేవాలయ అధికారులు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానానికి అనుసంధానంగా ఉన్న దుమ్ముగూడెం మండలంలోని పర్ణశాల పుణ్యక్షేత్రంలో సీతమ్మవారి నారచీరల ప్రదేశం, సీతవాగు వద్ద వ్యర్థపదార్థాలు, ప్లాస్టిక్ బాటిల్స్‌తో అపరిశుభ్రత వాతావరణం నెలకొని ఉంది. దక్షిణ భారతదేశంలో రెండవ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలానికి 35కిలో మీటర్ల దూరంలో ఉన్న పర్ణశాల పుణ్యక్షేత్రానికి నిత్యం వేలాదిమంది యాత్రికులు, భక్తులు పర్ణశాల పుణ్యక్షేత్రానికి వచ్చి శ్రీసీతారామచంద్రస్వామివారిని దర్శించుకుంటారు. శ్రీస్వామి వారి దర్శనం అనంతరం రామాయణ ఘట్టంలోని చారిత్రక ఆనవాళ్ళు కలిగిన సీతారాముల పంచవటి కుటీరం, సీతవాగు వద్ద ఉన్న సీతమ్మవారి నారచీరల ప్రదేశాన్ని ఎంతో భక్తి శ్రద్ధలతో తిలకించి వెళ్తుంటారు. నిత్యం ఎంతో మంది భక్తులు దర్శించుకుంటున్న సీతవాగు ప్రాంతంలో ప్లాస్టిక్ వస్తువులు, వ్యర్థ పదార్థాలతో సీతవాగు కలుషితమై దుర్వాసన వెదజల్లుతుంది. ప్రతి సంవత్సరం వివిధ వేలంపాటల రూపంలో పర్ణశాల దేవాలయానికి లక్షల రూపాయల ఆదాయం వస్తున్న సంబంధిత దేవాదాయ శాఖ అధికారులు పర్ణశాల అభివృద్ధిపై ఎటువంటి శ్రద్ధ తీసుకోకుండా సవతి తల్లి ప్రేమను చూపుతున్నారు. సీతవాగు వద్ద ఉన్న నారచీరల ప్రదేశంలో గౌడ్ పాటకు సంవత్సరానికి సుమారు రూ.25నుండి రూ.30లక్షల వరకు వేలంపాటల ద్వారా ఆదాయం వస్తున్నా ఆ ప్రాంతంలోని పరిశుభ్రతను పాటించడంలో దేవాదాయ శాఖ అధికారులు విఫలం అయ్యారు. అక్కడికి వచ్చిన భక్తులకు కనీస సౌకర్యాలు లేక ఎండకు, వానకు అనేక ఇబ్బందులు పడుతున్నారు. సుదూర ప్రాంతాల నుంచి ఎంతో భక్తిభావంతో పర్ణశాల వచ్చి సీతమ్మవారి నారచీరల ప్రదేశాన్ని తిలకించే భక్తులకు సీతవాగు పరిసర ప్రాంతాలను చూసి ముక్కున వేలేసుకుంటున్నారు. భక్తుల మనోభావాలను దెబ్బతీయకుండా సీతమ్మవారి నారచీరల ప్రదేశంలో ఉన్న సీతవాగును శుభ్రపరచాలని వ్యర్థ పదార్థాలను తొలగించాలని పలువురు భక్తులు కోరుకుంటున్నారు.





## భూ వివాదంలో ఇరువర్గాల మధ్య కొట్లాట...ఇద్దరికి గాయాలు..

పెనుబల్లి, జూన్ 06, ప్రభాతవార్త

మండల పరిధిలోని రామచంద్రాపురం గ్రామంలో గత కొన్నేళ్ళుగా భూ వివాదం నడుస్తోంది. భూమికి సంబంధించి రైతులకి దారి వివాదం ఏర్పడటంతో గత కొన్నేళ్ళుగా వివాదం కొనసాగుతూనే ఉంది. మధ్యలో పెద్దలో జోక్యం చేసుకుని, సర్దుబాటు చేస్తూనే ఉన్నారు. తిరిగి మరలా మంగళవారం కొంత మంది రైతులు పొలంలోకి వెళ్ళేందుకు ప్రయత్నించగా మళ్ళీ దారి వివాదం నెలకొంది. దీంతో ఇరువురు రైతుల మధ్య ఘర్షణ వాతావరణం ఏర్పడి కొట్లాట జరగటంతో వజ్రాల కేశవరెడ్డి, ఎస్.కె. రియాజ్ పాషా అనే ఇద్దరు వ్యక్తులకు గాయాలయ్యాయి. పెనుబల్లి ఏరియా వైద్యశాలలో వారు చికిత్స పొందారు. ఇరువర్గాల రైతులు ఏ ఒక్కరూ కూడా



విషయం. బంజర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు ఇవ్వలేదని పోలీసులు తెలిపారు.

# నేరాలు-దారుణాలు

## మంద అపూర్వకు కలెక్టర్ అభినందనలు



ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 6 ప్రభాతవార్త :

యుపీఎస్‌సీ సివిల్ ఫలితాలలో 646ర్యాంకు సాధించిన మంద అపూర్వకు హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అభినందనలు తెలియచేశారు. ఎక్సైజ్ కాలనీకి చెందిన మంద అపూర్వ మర్యాదపూర్వ కంగా కలెక్టర్‌ను కలిసిన సందర్భంగా కలెక్టర్ అభినందనలు తెలియచేస్తూ ముస్సోరిలో జరిగే ఫౌండేషన్ కోర్సు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు ఆచార్య అశోక్‌కుమార్, రజనీదేవి పాల్గొన్నారు.

## వర్సిటీ అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయవచ్చు

### -కేయూ పూర్వ ఉపకులపతి ఆచార్య లింగమూర్తి

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 6 ప్రభాతవార్త :




కేయూలో మంగళవారం తెలంగాణ రాష్ట్రంలోని వర్సిటీ కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్టు టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాఫర్ నిజాం సెమినార్ హాల్‌లో సదస్సు నిర్వహించారు. తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ కాంట్రాక్టు టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోద్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా కాకతీయ విశ్వవిద్యాలయ పూర్వ ఉపకులపతి ఆచార్య ఎన్.లింగమూర్తి హాజరై ప్రసంగించారు. యూనివర్సిటీలు రెగ్యులర్ అధ్యాపకులు లేక తన అస్తిత్వాన్ని కోల్పోతున్నాయని, ఈ పరిస్థితులలో చాలా సంవత్సరాల నుంచి యూనివర్సిటీలో కాంట్రాక్ట్ అధ్యాపకులుగా బోధన చేసునతన్న అధ్యాపకులు అందరిని ప్రభుత్వం రెగ్యులరైజ్ చేస్తే వర్సిటీలకు పూర్వ వైభవం వస్తుందన్నారు. ప్రభుత్వం యూనివర్సిటీ విద్యా వ్యవస్థను పటిష్టం చేయాలని అనుకుంటే మొదటగా కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లను రెగ్యులరైజ్ చేయాలని తర్వాత నోటిఫికేషన్ ద్వారా మిగిలిన పోస్టులను నింపుకోవడానికి ఏ అడ్డంకులు ఉండవని సూచించారు. ప్రైవేటు విశ్వవిద్యాలయాలకు ధీటుగా ప్రభుత్వ యూనివర్సిటీలు నడవాలంటే తక్షణమే యూనివర్సిటీ ఒప్పంద అధ్యాపకులను రెగ్యులర్ చేయాలని అన్నారు. వర్సిటీలకు స్వయం ప్రతిపత్తి ఉంది కాబట్టి వారి సర్వీసును గుర్తించి, రెగ్యులరైజ్ చేయడం సాధ్యమని అన్నారు. అర్హతలు ఉన్న ప్రతి ఒప్పంద అధ్యాపకుడికి వెంటనే గైడ్ షిప్ ఇచ్చి యూనివర్సిటీలను పరిశోధన వైపు మళ్లించి నాక్‌లో మంచి గ్రేడ్ వచ్చే విధంగా విశ్వవిద్యాలయాల ఉపకులపతులు ఉన్నత విద్యామండలి ఆ దిశగా అడుగులు వేయాలని అన్నారు. అదేవిధంగా ప్రతీ డిపార్ట్‌మెంట్‌లో కాంట్రాక్టు అధ్యాపకులకు విభాగాధిపతి బీఓఎస్, డీన్స్ గా కూడా అవకాశాలు ఇవ్వాలని, అవసరమున్న చోట అడ్మినిస్ట్రేటివ్ పొజిషన్స్ ఇచ్చి వర్సిటీల అభివృద్ధికి వారిని పాలుపంచుకునే విధంగా వర్సిటీలు ఉండాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న 1335మందిని రెగ్యులరైజ్ చేయాలని, వర్సిటీలు కాంట్రాక్టు పార్ట్‌టైం అధ్యాపకులచే నడుస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ కాంట్రాక్టు అసోసియేషన్ బాధ్యులు ఆర్‌డి.ప్రసాద్, నాగయ్య, చందూలాల్, రవి, మధుశ్రీ, కృష్ణయ్య, అనిల్, శ్రీదేవి, రాధిక, కవిత, భిక్షపతి, మల్లేశ్, విజయ్, రాజేశ్వరి, అరవింద్, గోపి, అనీఫ, శ్రీనివాస్, విజయ్, కల్పన, ఉషా,మధుకర్‌రావు, దయాకర్, శ్రీధర్‌రావు, దామోదర్ పాల్గొన్నారు.

## వివాహిత ఆత్మహత్య

అన్నపురెడ్డిపల్లి, జూన్ 06 , ప్రభాతవార్త

మండల పరిధిలోని జానకీపురం గ్రామంలో వివాహిత కోలా అఖిల (23) ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం జరిగింది. భార్యా భర్తల మధ్య మనస్పర్థల కారణంగానే ఇంట్లో ఎవరూ లేనిసమయ ంలో ఉరివేసుకుని చనిపోయినట్లు గ్రామస్తులు తెలియజేశారు. చనిపోయిన అఖిలకు భర్త వెంకటేశ్వరరావు,ఇద్దరు పిల్లలు ఉన్నారు. భర్త వేదింపుల వలననే తమ కుమార్తె ఆత్మహత్య చేసుకుందని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.తండ్రి తిరుమలరావు పిర్యాదు మేరకు యస్.ఐ షాహిన కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆమె తెలియజేశారు.

## వైన్ షాపులో చోరీ

అన్నపురెడ్డిపల్లి, జూన్ 06 , ప్రభాతవార్త



మండల పరిధిలోని యర్రగుంట కార్తికేయ వైన్ షాపులో సోమవారం అర్ధరాత్రి చోరీ జరిగింది.నిర్వాహకులు తెలియజేసిన వివరాల ప్రకారం గుర్తు తెలియని వ్యక్తులు షట్టర్ తాళాలు పగుల గొట్టి షాపులోకి ప్రవేశించి సుమారు 4 లక్షల విలువైన మద్యం సీసాలను అపహరించారని, వైన్ షాపులో ఉన్న సిసి కెమేరాలవైర్లను కూడా కత్తిరించారన్నారు. చోరీ సంఘటనపై పోలీసులకు సమాచారం ఇవ్వగా సిఐ వసంతకుమార్, యస్.ఐషాహిన సంఘటనా స్థలాన్ని సందర్శించి పరిసరాలను, సిసి పుటేజీలను పరిశీలించారు. క్లూస్ టీంతో ఆధారాలుసేకరించి బాదితుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలియజేశారు.

## గంగ దేవమ్మ ఆశీస్సులు అందరిపై ఉండాలి: దొంతిరెడ్డి వెంకటరెడ్డి

వేములపల్లి, జూన్ 6 ప్రభాతవార్త

యాదవుల ఆరాధ్య దైవం గంగదేవమ్మ తల్లి ఆశీస్సులు అందరిపై ఉండాలని రావులపెంట గ్రామపంచాయితీ సర్పంచ్ దొంతిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. మంగళవారం వేములపల్లి మండలం రావులపెంట గ్రామంలో గంగదేవమ్మ పండుగ సందర్భంగా సర్పంచ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గంగమ్మతల్లి గ్రామ దేవతల ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషంగా ఆయురారోగ్యాలతో కలిసి మెలసి ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. గ్రామ దేవతల పండుగలతో గ్రామంలో ఐక్యతభావం పెరుగుతుందన్నారు.

## ఇటుకబట్టీలో వలస కార్మికుడి మృతి

మాడ్గులపల్లి, జూన్ 6 ప్రభాతవార్త

ఇటుకబట్టీలో పనిచేస్తున్న ఒడిశా రాష్ట్రానికి చెందిన వలస కార్మికుడు మృతి చెందిన సంఘటన మాడ్గులపల్లి మండలంలో చోటు చేసుకుంది. ఎస్ఐ కైగూరి నరేష్ తెలిసిన ప్రకారం సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. ఒడిశా రాష్ట్రానికి చెందిన వదనమాజీ (57) గత ఐదు నెలలుగా



మండల పరిధిలోని ఇందుగుల గ్రామ సమీపంలోనిరామవరపు మహాదేవయ్య ఇటుకబట్టీలో కూలీ పనిచేస్తూ అక్కడే స్థిర నివాసం ఉంటున్నాడు. సోమవారం ఉదయం రోజు వారీగా ఇటుక బట్టీలో పనికి వెళ్లిన వదనమాజీ మధ్యాహ్నం పని ముగించుకొని ఇంటికి వచ్చి నిమ్మరసం కలిపి ఇవ్వమని తన భార్యతో చెప్పగా ఆమె నిమ్మరసం కలిపి ఇచ్చింది. నిమ్మరసం తాగిన వదనమాజీ అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. భార్యకుమారుడు ఇటుక బట్టీ యజమాని సహాయంతో చికిత్స నిమిత్తం మిర్యాలగూడ ఏరియా ఆస్పత్రికి తరలించారు. పరీక్షించి వైద్యులు 3 గంటల సమయంలో మృతిచెందినట్లు తెలిపారు. మృతునికి భార్యతోపాటు నలుగురు కుమార్తెలు కుమారుడు ఉన్నారు. మృతుని భార్య పబమాజీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## గురవయ్యకు నివాళులర్పించిన ఎంఎల్ఏ



కారేపల్లి, (ప్రభాతవార్త, జూన్ 6

సింగరేణి మండలానికి విశ్వనాధపల్లికి చెందిన సీనియర్ జర్నలిస్టు తాతా శ్రీనివాస్‌రావు తండ్రి తాతా గురవయ్య (85) వడదెబ్బ ప్రభావంతో మృతి చెందగా మంగళవారం శాసనసభ్యులు లావుడ్యారాములు నాయక్ ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, తుమ్మలపల్లి ప్రసాద్‌లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్ష కార్యదర్శులు పెద్దబోయిన ఉమాశంకర్, ఇస్లావత బన్సీలాల , ఎంపిపి మాలోతు శకుంతల, వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాస్, మండల రైతుబంధు కన్వీనర్ ఈసాల నాగేశ్వరరావు, ముత్యాల సత్యనారాయణ, కృష్ణారెడ్డి, చాగంటి కోటయ్య, చీమలపాడు సర్పంచ మాలోతు కిషోర్, మర్సకట్ల రోశయ్య, భూక్యా రాంకిషోర్‌నాయక్, యర్రబెల్లి రఘు, జూపెల్లి రాము, బానోతు కోటి, బానోతు రూప్లా, జాల సాంబ, బానోతు వీరన్న (చక్రం), బానోతు భాస్కర్, కార్యాలయ ఇంచార్జి తొగర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బకు వృద్ధుడి మృతి

కారేపల్లి, (ప్రభాతవార్త, జూన్ 6



సింగరేణి మండలం విశ్వనాధపల్లికి చెందిన తాతా గురవయ్య (86) వడదెబ్బ ప్రభావంతో మృతి చెందాడు. విశ్వనాధపల్లిలో నివసిస్తున్న గురవయ్య సోమవారం గేదెలకు మేత కోసం చేను వద్దకు వెళ్లిన ఆయన సొమ్మసిల్లి అక్కడే పడిపోయారు ఆ సమయంలో కుటుంబం భ్యులు తిరుపతికి వెళ్లారు చుట్టుపక్కల వారు గురవయ్య కనపడకపోవడంతో చేను వద్దకు వెళ్లి చూడగా అప్పటికే చనిపోయాడు. మృతునికి భార్య వెంకమ్మ ఇద్దరు కుమారులు తాతా శ్రీనివాసరావు, అచ్చారావు, ఒక కుమార్తె ఉన్నారు.

## గుండెపోటుతో వ్యక్తి మృతి



ఖమ్మం (రూరల్), జూన్ 06, ప్రభాతవార్త :

మండలంలోని తెల్దారుపల్లి గ్రామానికి చెందిన సోమనబోయిన రవికుమార్ (42) గుండెపోటుతో మంగళవారం ఉదయం మృతి చెందారు. ఈ సందర్భంగా రవి మృతదేహాన్ని సీపీఎం నాయకులు తమ్మినేని కోటేశ్వరరావు సందర్శించి రవి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రవి మరణ వార్త సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తీవ్ర దిగ్భ్రాంతికిలోనై వారి కుటుంబ సభ్యులతో ఫోన్‌లో మాట్లాడి రవి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మృతునికి భార్య కుమార్తె, కుమారుడు ఉన్నారు. రవి సోదరుడు వినోద్‌కుమార్ వియత్నాం దేశంలో వ్యాపారాలు నిర్వహిస్తున్నాడు. రవి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన వారిలో గ్రామ సర్పంచ్ సిద్దినేని కోటయ్య, సీపీఎం నాయకులు షేక్ రంజాన్‌పాషా, జక్కంపూడి కృష్ణ, బోడపట్ల రాజేందర్, గజ్జి పట్టాబి, బోడపట్ల శ్రీను, బోళ్ళ గురునాథం, కామేపల్లి మాజీ జడ్పీటీసీ మేకల మల్లిబాబు, వైఎస్ఆర్ సీపీ కృష్ణ, జిల్లా నాయకులు పండగ శ్రీనివాస్, రంగిశెట్టి ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.




# జీలుగు విత్తనాలు పంపిణీకి సిద్ధం

-సాధాసీదాగా మండల

సర్వసభ్య సమావేశం




దుమ్ముగూడెం, ప్రభాతవార్త : దుమ్ముగూడెం మండలంలోని రైతాంగానికి జీలుగు విత్తనాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని దుమ్ముగూడెం వ్యవసాయ అధికారి నవీన్‌కుమార్ రైతులకు తెలిపారు. దుమ్ముగూడెం మండల సర్వసభ్య సమావేశం ఎంపిపి రేసులక్ష్మీ అధ్యక్షతన మంగళవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో జరిగింది. ఈ సందర్భంగా ఏవో నవీన్‌కుమార్ మాట్లాడుతూ .. పొడుదుక్కుల్లో పత్తి విత్తనాలు వేయవద్దని, అదును చూసుకోని విత్తనాలు నాటుకోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. దుమ్ముగూడెం పిహెచ్‌సి వైద్యాధికారి డా.పుల్లారెడ్డి మాట్లాడుతూ .. కేసిఆర్ కిట్టు ద్వారా మూడు నెలలకు గాను 168 మంది లబ్ధిదారులకు కేసిఆర్ కిట్లను అందజేశామని, కంటి వెలుగు ద్వారా 36,99 మందికి కంటి పరీక్షలు నిర్వహించి కళ్ళ జోడ్లు అందించామని ఆయన తెలిపారు. గౌరవరం గ్రామంలో విద్యుత్ సమస్య పరిష్కరించాలని రైతులు మోటార్ కనెక్షన్లు డబ్బులు చెల్లించిన వారికి కనెక్షన్ ఇప్పించాలని కొన్ని ప్రాంతాలలో విద్యుత్ వైర్లు కిందకు వేలాడుతున్నాయని వాటిని సరిచేయాలని, ప్రజాప్రతినిధులు సమావేశం దృష్టికి తీసుకుని వెళ్ళారు. అలాగే మిషన్ భగీరథ ద్వారా మారుమూల గ్రామాలకు మంచినీటి సరఫరా అవ్వడం లేదని, పలువురు ప్రజాప్రతినిధులు సమావేశం దృష్టికి తీసుకుని వెళ్ళారు. చౌక దుకాణాల ద్వారా పేద ప్రజలకు అందిస్తున్న రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని దుమ్ముగూడెం తహసిల్దార్ మణిధర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎంపిడివో జీ.ముత్యాలరావు, వివిధ శాఖల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపిటిసీలు, తదితరులు పాల్గొన్నారు.

## కొల్లు చెరువును సందర్శించిన జడ్పీటీసీ శ్రీలత

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఊరురా చెరువుల పండుగ సందర్భంగా పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు జూన్ 8న జరగబోయే ఊరురా చెరువు పండగ సందర్భంగా ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారితో కలిసి బూర్గంపహాడ్‌లో కొల్లు చెరువుని, పరిసర ప్రదేశాలను పరిశీలించిన బూర్గంపహాడ్ మండల జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత, స్థానిక సర్పంచ్ సిరిపురపు స్వప్న, నియోజకవర్గం పరిశీలకులు షాబీర్ భాషా, ప్రధాన కార్యదర్శి జక్కం సుబ్రహ్మణ్యం, మండల యూత్ ప్రెసిడెంట్ గోనెల నాని, మాజీ జెడ్పిటిసి భూపల్లి నరసింహారావు, బొల్లు రవి, రమేష్, తోకల సతీష్, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఆకాంక్షల 'దీక్షా దివస్" పోస్టర్‌లు ఆవిష్కరణ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :




సీపీఐ (ఎం.ఎల్) ప్రజాపంథ ఆధ్వర్యంలో ప్రజా ఆకాంక్షల దీక్షా దివస్ పేరున వాల్ పోస్టర్లను ఆ పార్టీ భద్రాద్రికొత్తగూడెం జిల్లా కార్యదర్శి కెచ్చెల రంగారెడ్డి మంగళవారం ఆవిష్కరించారు. మండల పరిధిలోని రామచంద్రునిపేట గ్రామంలో ఆ పార్టీ మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి దశాబ్ద కాలం అవుతున్నా ప్రజల ఆకాంక్షల మేరకు ఎటువంటి అభివృద్ధి జరగలేదని ప్రభుత్వం మాత్రం సంబురాలు చేసుకోవడ విడ్డూరంగా ఉందని ఆయన అన్నారు. నిరుద్యోగ సమస్య, పోడు భూముల సమస్య, రైతు రుణాల సమస్య, రేషన్‌కార్డులు, పెన్షన్ల సమస్యలు ఇలా అనేక సమస్యలు నెలకొని ఉన్నాయని ఆయన దుయ్యబట్టారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కెచ్చెల కల్పన, సాయన్న, సున్నం వీరభద్రం, కల్లూరి శంకర్, నారాయణ, శాంతమ్మ, రామచిట్టి, తదితరులు పాల్గొన్నారు.

## కే.రేగుబల్లి ఆశ్రమ పాఠశాలలో ధరఖాస్తుల ఆహ్వానం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామసమీపంలో ఉన్న కే.రేగుబల్లి -1 గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుకునే విద్యార్థినిలకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల హెచ్.ఎం.డి.నాగమణి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 10వ తరగతి తెలుగు మీడియంలో 16 సీట్లు, ఇంగ్లీష్ మీడియంలో 9వ తరగతి నాలుగు, 8వ తరగతి మూడు, 7వ తరగతి 10, 6వ తరగతి 95 మొత్తం 135 సీట్లు ఖాళీగా ఉన్నాయని, విద్యార్థులు ధరఖాస్తులు చేసుకోవాలని 2023 -2024 విద్యాసంవత్సరంలో చదవే విద్యార్థినీలు ధరఖాస్తు చేసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## ఉత్తమ ఫోటోగ్రాఫర్‌గా అవార్డు ప్రధానం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దళిత బంధు పథకంలో లబ్దిపొంది ఫోటో స్టూడియోను సక్రమంగా నడుపుకుంటూ అభివృద్ధి పథంలో నడుస్తున్న దుమ్ముగూడెం మండలం సీతానగరం గ్రామానికి చెందిన గనగం రఘు అనే ఫోటోగ్రాఫర్‌కు ఉత్తమ ఫోటో గ్రాఫర్‌గా ప్రభుత్వ విప్ రేగా కాంతారావు, జిల్లా కలెక్టర్ అనుదీప్ చేతులమీదుగా అవార్డును స్వీకరించాడు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం కొత్తగూడెంలో జరిగిన ఒక కార్యక్రమంలో సీతానగరం గ్రామానికి చెందిన గనగం రఘుకు ఉత్తమ ఫోటోగ్రాఫర్‌గా అవార్డుతో పాటు ప్రశంసాపత్రాన్ని అందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, ఇల్లందు ఎమ్మెల్యే హరిప్రియ, పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు. దళిత బందుతో పాటు ఈ అవార్డును అందుకోవడానికి సహకరించిన భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్యకు,అధికారులకు రఘు కృతజ్ఞతలు తెలిపారు.

## తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో పాల్గొన్న జెడ్పిటిసి శ్రీలత

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



పాల్వంచ మండలం నవభారత్‌లో ఏర్పాటు చేసిన పరిశ్రమల ప్రగతి ఉత్సవ వేడుకలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పరిశ్రమలకు ప్రోత్సాహంగా టిఎస్‌ఐ పాస్ ఏర్పాటు చేసి చిన్న స్థాయి నుంచి పెద్ద పరిశ్రమలు అభివృద్ధి చెందడానికి అవకాశం కల్పిస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని బూర్గంపహాడ్ జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత కొనియాడారు. కెటీపీఎస్ అండ్ బీటీపీఎస్ అండ్ ఐటీసీ పరిశ్రమలతో అనుసంధానంగా ఉన్న చిన్న పరిశ్రమలు, దళిత బంధుతో ఏర్పడిన పరిశ్రమల శాఖ వారిని శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మహాలక్ష్మి అండ్ మైథిలి గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ ప్రొప్రైటర్, బూర్గంపహాడ్ మండల జడ్పిటిసి కామిరెడ్డి శ్రీలత, పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే హరిప్రియ తదితరులు పాల్గొన్నారు.

## వద్దిమెట్ట చెరువును సందర్శించిన బీఆర్ఎస్ నాయకులు

సారపాక, ప్రభాతవార్త:



తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈనెల 8వ తారీకు జరబోయే చెరువుల పండుగ సందర్భంగా సారపాకలోని వద్దిమెట్ట కుంట చెరువుని అధికారులు, స్థానిక రైతులతో కలిసి పరిశీలించిన పిఎసిఎస్ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి, శ్రీనివాసరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, బూర్గంపహాడ్ మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు సందర్శించి పరిశీలించారు.

## పర్యావరణ పరిరక్షణ కోసం పనిచేయాలి

భూపాలపల్లి, జూన్06, ప్రభాతవార్త



పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు పనిచేయాలని భూపాలపల్లి ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు అన్నారు. పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం స్థానిక జీఎం కార్యాలయంలో అధికారులు, సిబ్బంది పర్యావరణ ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ పర్యావరణం కోసం అవగాహన పెంచుకోవటానికి అవగాహన పెంచుకోవాలని, ప్లాస్టిక్ నిరోధం కోసం అందరూ సహకరించాలని సూచించారు. 1972లో ఐక్యరాజ్యసమితి మానవ పర్యావరణంపై సమావేశం నిర్వహించి పర్యావరణ పరిరక్షణ కోసం చర్యలు చేపట్టాలని సూచించటం జరిగిందన్నారు. కాలుష్య నియంత్రణ కోసం, పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతగా గుర్తించి పనిచేయాలన్నారు. కార్యక్రమంలో భాగంగా కార్యాలయ ఉద్యోగులకు నార సంచులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏజిఎం రామలింగం, ఏజిఎం జోతి, సత్యనారాయణ, ఏరియా సర్వే ఆఫీసర్ జివిఎల్ ప్రసాద్, డిజీఎం పర్సనల్ అజ్మీర తుకారాం, ఫైనాన్స్ మేనేజర్ సురేఖ, పర్సనల్ మేనేజర్ బి శివకేశవరావు, ఎన్విరాన్‌మెంట్ ఆఫీసర్ బి కృష్ణప్రసాద్ పాల్గొన్నారు.

# మతతత్వ శక్తులను పారద్రోలే సత్తా ఎర్రజెండాకే ఉంది

### -ఉపాధి హామీ పథకం కమ్యూనిస్టుల పోరాట ఫలితమే-ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా జూన్ 11న ప్రజాగర్జన : భాగం

*చింతకాని, జూన్ 6, ప్రభాతవార్త :* సంపదతను దోచిపెడుతూ, మతం, కులం పేరుతో ప్రాంతాలు, ప్రజల మధ్య చిచ్చుపెడుతున్న బీజేపీకి 2024లో జరిగే ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పాలని జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు మంగళవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఈ నెల 11న కొత్తగూడెంలో జరిగే ప్రజాగర్జన సభ విజయవంతం చేయాలని కోరుతూ మండలంలోని నాగిలిగొండ, ప్రొద్దుటూరు, కోమట్లగూడెం, నేరడ, రాఘవాపురం, వందనం గ్రామాలలో కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... దేశంలో ప్రజలకు రక్షణ లేక ప్రమాదంలో పడ్డారని, దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అవినీతి పరులు, అక్రమార్కులు, బీజేపీ పాలనలో పెరిగిపోయారని, వారంతా బీజేపీ, ఆర్ఎస్ఎస్ శక్తులే అన్నారు. మహిళా రెజిలర్స్ రోడ్డెకి ఆవేదన వ్యక్తం చేస్తున్నారంటే పరిస్థితి అర్ధమవుతుందన్నారు. దేశ ప్రజల కోసం కాకుండా రేపిస్టులకు రూ. లక్షల, కోట్లు ఎగనామం పెట్టే వారికి మోడీ సర్కార్ బాసటగా



నిలుస్తోందని విమర్శించారు. ఏటా 2కోట్ల ఉద్యోగాలు ఇస్తామని గద్దెనెక్కి బీజేపీ ఉద్యోగాలు కల్పించకపోగా ప్రభుత్వ రంగ సంస్థలను తెగనమ్మేందుకు సిద్ధమయ్యారని చెప్పారు. కార్మిక చట్టాలను రద్దు చేసి వారి హక్కులను కాలరాశారని చెప్పారు. ఆదాని, అంబానీల జపం చేస్తూ దేశాన్ని కారుచౌకగా కార్పోరేట్ల చేతుల్లో పెట్టేందుకు కేంద్రంలో విచ్చినకర శక్తుల నుండి కాపాడుకోవాలంటే దేశవ్యాప్తంగా ఉన్న పార్టీలు ప్రజలు ఏకం కావాలని, ఆ దిశగా అడుగులు పడుతున్నాయని తెలిపారు. కమ్యూనిస్టుల పోరాట ఫలితంగానే ఆనాటి యుపీఏ ప్రభుత్వం ఉపారధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టిందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఏక కాలంలో రుణమాఫీ చేయాలని, అర్హులైన పేదలందరికి ఇండ్ల స్థలాలు, డబుల్ బెడ్ రూం ఇండ్లు మంజూరు చేయాలని , అర్హులైన వృద్ధులు, వికలాంగులకు, వితంతువులకు పెన్షన్లు మంజూరు చేయాలని, కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఎన్నికలలో అనేక హామీలు ఇచ్చి గద్దెనెక్కిన తర్వాత ప్రజల హామీలను విస్మరించిన పాలకులపై పోరాటాలకు ప్రజలను సిద్ధం చేసేందుకు ఈ నెల 11న పోరాటాల గడ్డ కొత్తగూడెం కేంద్రంగా సీపీఐ ప్రజా గర్జన బహిరంగ సభను నిర్వహించడం జరుగుతుందని, ఈ బహిరంగ సభకు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమతి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఏపూరి రవీంద్రబాబు, మండల కార్యదర్శి పావులూరి మల్లికార్జున్, సహాయ కార్యదర్శులు దూసరి గోపాలరావు, అబ్బురి మహేష్, మండల నాయకులు పదిమల వెంకటనర్సయ్య, సింగారపు సత్యనారాయణ, షేక్ దస్తగిరి, గోగుల ఆది, రెడ్డిబోయిన శ్రీను, అమర్లపూడి వెంకన్న, బక్కిరెడ్డి, జానకిరాములు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో మోటార్‌సైకిల్‌ర్యాలీ

*మధిరటౌన్,జూన్6ప్రభాతవార్త* ఖమ్మం మాజీ ఎంపి పొంగులేటిశ్రీనివాసరెడ్డి ముఖ్య అనుచరుడు సీనియర్ నాయకుడు డా.కోటరాంబాబు ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలో భారీ మోటార్‌సైకిల్‌ర్యాలీని నిర్వహించారు. కోటరాంబాబు జన్మదిన కార్యక్రమాన్ని పురష్కరించుకుని శ్రీనన్న క్యాంపుకార్యాలయంలో ముఖ్యనాయకుడు తూంబూరుదయాకర్‌రెడ్డి, ఇతర నాయకుల సమక్ష్యంలో శ్రేణుల నడుమ కేక్‌కట్‌చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం



వివిధప్రాంతాల నుండి వచ్చిన అభిమానులు మోటార్‌సైకిళ్ళు,ఆటోలతో పట్టణంలోని ప్రధానవీధుల మీదుగా ర్యాలీని నిర్వహించారు. అంబేద్కర్‌సెంటర్‌లో రాజ్యాంగనిర్మాణ డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో రాంబాబుతో పాటు నాయకులు మాట్లాడుతూ నిబద్ధత,నిజాయితీ కలిగిన ప్రజానాయకుడు పొంగులేటిశ్రీనివాసరెడ్డి అనుచరులుగా తాము గర్విస్తున్నామన్నారు. రానున్న ఎన్నికల్లో బలమైన రాజకీయ వేదిక ద్వారా ప్రజల్లోకి వెళ్ళనున్నామని, తమనాయకునికి,మాకు ప్రజల మద్దతు మెండుగా ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన అభిమానులు, ఎమ్మార్పిఎస్,ఎంఇఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికే ప్రజా గర్జన: భాగం

**11న కొత్తగూడెంలో భారీ బహిరంగ సభ**

*బోనకల్ ప్రభాతవార్త:* ప్రజా సమస్యల పరిష్కారం కోసం జూన్ 4న కొత్తగూడెంలో సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ప్రజా గర్జన బహిరంగ సభకు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు భాగం హేమంతరావు పిలుపునిచ్చారు. బోనకల్ మండలంలోని బ్రాహ్మణపల్లి, కలకోట, రాయన్నపేట, మోటమర్రి తదితర గ్రామాలలో ఆయన మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 11న కొత్తగూడెంలో ప్రకాశం స్టేడియంలో జరగనున్న ప్రపజా గర్జనకు వేలాదిగా తరలి రావాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను, ప్రజా సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడం కోసమే ప్రజా గర్జన చేపటామన్నారు. ఈనెల 11న జరిగే ప్రజా గర్జనకు నేటి నుండి గ్రామగ్రామాన ప్రచారం చేయటంతో పాటు వారి సమస్యలను కూడా తెలుసుకోనున్నట్లు ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. ధరణి సమస్యలు తెలుసుకోవడానికి జూన్ 11 తర్వాత సిపిఐ



ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని తీసుకొని పోరాడతామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, తోట రామాంజనేయులు, మండల కార్యదర్శి యంగల ఆనందరావు, జిల్లా సమితి సభ్యులు తూము రోషన్‌కుమార్, మండల నాయకులు పారుపల్లి నరసింహారావు, గుడిద కృష్ణ, యంగల పెద్ద రమేష్, ఏలూరి పూర్ణ చంద్రరావు, బుర్రి నాగేశ్వరరావు, వంగాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

*వేములపల్లి, జూన్ 7 ప్రభాతవార్త* తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అంగన్వాడీ కేంద్రాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వేములపలిల ఐసిడిఎస్ దామరచర్ల ప్రాజెక్టు, వేములపల్లి సెక్టార్ సూపర్‌వైజర్ సునీత అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని ఎన్ఎస్‌పి క్యాంపు దుర్గానగర్, తిమ్మారెడ్డిగూడెం అంగన్వాడీ సెంటర్ల ఆధ్వర్యంలో నిర్వహించిన అంగన్వాడీ బడిబాట కార్యక్రమంలో ఆమె పాలో ్గన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ నాలుగు సంవత్సరాల లోపు చిన్నారులను అంగన్వాడీ సెంటర్లకు పంపించాలన్నారు. పిల్లలకు అంగన్వాడీ సెంటర్లో పౌష్టికాహారం అందించడంతోపాటు చిన్నారుల ఎదుగుదలకు తోడ్పతున్నారన్నారు. గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు బలవర్ధకమైన పౌష్టికాహారాన్ని అంగన్వాడీ కేంద్రాల్లో



అందిస్తున్న ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్ర మంలో అంగన్వాడీ టీచర్లు, టీచర్ల నిర్మల, ఆయా లింగమ్మ, చిన్నారుల తల్లులు గాయత్రి ఉష, అనూష, శిరీష




## సిసిరోడ్‌కు భూమిపూజ



*మధిరటౌన్,జూన్6ప్రభాతవార్త* మండల పరిధిలోని ఆత్కూరు గ్రామంలో రూ.2లక్షలతో కొత్తగా మండల పరిషత్ నిధులతో చేపడుతున్న సిసిరోడ్‌పనులకు మంగళవారం గ్రామసర్పంచ్ అబ్బూరిసంధ్యారాణి భూమిపూజ చేసారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో అన్ని అంతర్గత రహదారులను సిసిరోడ్లుగా మార్చేందుకు కృషిచేస్తున్నామన్నారు. ఇతర మౌళిక సదుపాయాల కల్పనలో ప్రజల అవసరాలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషిచేస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ కంభంపాటిచిట్టిబాబు, ఎంపిటిసి మీనుగుపాండు,వార్డుసభ్యులు కృష్ణ,లాల్,కార్యదర్శి వేములకిరణ్‌కుమార్,పంచాయితీ సిబ్బంది ఉన్నారు.

## చంద్రబాబుకు అభినందనలు



*మధిరటౌన్,జూన్6ప్రభాతవార్త* తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షునిగా తిరిగి ఎన్నికైన మాజీ సిఎం చంద్రబాబునాయుడును మంగశవారం హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ ట్రస్ట్‌భవన్‌లో కలసి ఆపార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా.వాసిరెడ్డిరామనాధం, మధిరనియోజకవర్గ నాయకులు అభినందనలు తెలిపారు. ట్రస్ట్‌భవన్‌లో మంగళవారం తెలంగాణ రాష్ట్ర నాయకులతో అధ్యక్షుడు కాసానిజ్ఞానేశ్వర్‌ముదిరాజ్ అధ్యక్షతన సమావేశాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి చంద్రబాబునాయుడుతో పాటు ముఖ్యనాయకులు, పొలిట్‌బ్యూరోసభ్యులు హాజరయ్యారు. ఖమ్మంజిల్లాలో పార్టీ పరిస్థితులు, రానున్న ఎన్నికలకు సన్నర్ధం కావడం వంటి అంశాలపై చర్చించినట్లు డా.వాసిరెడ్డి తెలిపారు. తొలినుండి పార్టీలో ఉంటూ పార్టీ అభివృద్ధికి వాసిరెడ్డి చేస్తున్న కృషిని చంద్రబాబుతో పాటు రాష్ట్రనాయకులు అభినందించారు. ఈకార్యక్రమంలో వట్టికొండమోహన్‌రావు,బెజ్జంరాయప్ప తదితరులు ఉన్నారు.

## మధిర ఎఎంసి కమిటి ఇదే

*మధిరటౌన్,జూన్6ప్రభాతవార్త* మధిర వ్యవసాయమార్కెట్ కమిటి నూతన కమిటిని రాష్ట్ర మార్కెటింగ్‌శాఖ కమీషనర్ ప్రకటించారు. అధ్యక్షుడుగా బోనకల్ మండలానికి చెందిన బంధంశ్రీనివాసరావు,వైస్‌ఛైర్మన్‌గా మధిరమండలం మర్లపాడుగ్రామానికిచెందిన కటికలవెంకటసత్యనారాయణరెడ్డి,డైరెక్టర్‌లుగా సవరంవెంకటేశ్వర్లు,షేక్‌అజీం,తలుపులవిజయ్‌బాబు,శీలంకృష్ణారెడ్డి,కలసానివెంకటనారాయణ,కంచర్లబాబు,దోకుపర్తిసత్యంబాబు,బూక్యాబేబి,నీలంపానుమయ్య,దంతాలవెంకటనర్సింహారావు,సింగ్‌రంజిత్‌కుమార్,వేములవెంకటరత్నధనలక్ష్మి,లతో పాటు ఛైర్మన్ పిఎసిఎస్‌బోనకల్,జిల్లా మార్కెట్‌అధికారిఖమ్మం,ఎడిఎమధిర,ఛైర్‌పర్సన్‌మధిర మున్సిపాలిటిలు ఎక్స్ అఫీషియో గా ఉన్నారు.




## కాంట్రాక్టు కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలు ఇవ్వాలి

కొత్తగూడెం టౌన్, జూన్ 6 - ప్రభాతవార్త:



సింగరేని వ్యాప్తంగా పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలు అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కమిటీ అద్యక్షుడు యాదగిరి సత్తయ్య విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌లోని తాజ్‌కృష్ణ హోటల్‌లో స్టాండింగ్ కమిటీ ఆన్ లేబర్ టెక్స్‌టైల్స్ అండ్ స్కిల్స్, డెవలప్‌మెంట్ పార్లమెంటరీ కమిటీ సమావేశంలో సింగరేణి కోల్‌మైన్స్ కాంట్రాక్టు మజ్దూర్ సంఘ్ బీఎంఎస్ అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య మాట్లాడారు. సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు కోలిండియా మాదిరిగా హైపవర్ కమిటీ వేతనాలు చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. స్పందించిన పార్లమెంటరీ కమిటీ సభ్యులు యాజమాన్యంతో చర్చించి తదుపరి చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇనుపనూరి నాగేశ్వరరావు, దొడ్డి నిర్మల, బండారి శ్యాంసుందర్, గుండబోయిన భూమయ్య, చెన్నూరి రమేష్, గొడుగు సమ్మయ్యలు పాల్గొన్నారు.

## కేటీపీఎస్ సీఈలకు ప్రశంసలు

పాల్వంచ, జూన్ 6 - ప్రభాతవార్త:



రాష్ట్ర అవతరణ వేడుకల్లో భాగంగా మంగళవారం పారిశ్రామిక సంబురాలు నిర్వహించారు. ఇందులో భాగంగా విప్ రేగా కాంతారావు, ఎమ్మెల్యేలు వనమా వెంకటేశ్వరరావు, హరిప్రియ, కలెక్టర్ అనుదీప్‌ల చేతుల మీదుగా కేటీపీఎస్ సీఈలు వెంకటేశ్వరరావు, ప్రభాకర్‌రావులకు ప్రశంసా పత్రాలను అందించారు.




# తూతూమంత్రంగా మండల సర్వసభ్య సమావేశం

-సమయపాలన పాటించని అధికారులు

-రైతు పండించిన పంట తింటూ రైతుకు ప్రభుత్వం మోసం

-మండిపడ్డ ప్రజాప్రతినిధులు

ములకలపల్లి, జూన్ 6 ప్రభాతవార్త :




ములకలపల్లి మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశం తూతూమంత్రంగా సాగింది. వైస్‌ఎంపీపీ కొదుమూరి పుల్లారావు అధ్యక్షత వహించరు. సర్వ సభ్య సమావేశానికి 27 శాఖలకు చెందిన అధికారులు హాజరుకావాల్సి ఉండగా కేవలం 16 శాఖల అధికారులు మాత్రమే హాజరుకావడంతో తూతూమంత్రంగా సమావేశం సాగింది. ప్రభుత్వ పనితీరును ఎండగడుతూ పలువురు ప్రజాప్రతినిధులు సమస్యలను అధికారుల ఎదుట ఎత్తిచూపారు. పాత గంగారం మాజీ ఎంపీటీసీ మడకం విజయ ప్రభుత్వం అట్టహాసంగా నిర్వహిస్తున్న దశాబ్ధి ఉత్సవాలు దేనికోసం నిర్వహిస్తున్నారని అధికారులను ప్రశ్నించారు. వంద మంది తెలంగాణ బిడ్డలు అమరులై తెలంగాణ సాధిస్తే ఎంతమంది అమరుల కుటుంబాలను పరామర్శించారు...ఆదుకున్నారని మండిపడ్డారు. అమరుల త్యాగాల స్మరణకు దశాబ్ధి ఉత్సవాల్లో ఒక గంట సమయం కేటాయించలేరా...రాష్ట్రం ఏర్పడి పదేళ్లయితే ఎన్ని ఉద్యోగాలు యువతకు ఇచ్చారో ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. దేశానికి వెన్నముక రైతన్న అంటూ రైతన్న పండించే పంట తింటూ రైతును మోసం చేస్తున్నారని, రూ.లక్ష రుణమాఫీ ఎంతమందికి చేశారని, ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని చెప్పి అలా కల్లాల్లో వదిలేయడంతో ధాన్యం చూస్తూ రైతులు గోసపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో ఎంతమంది పేదలకు ఎన్ని డబుల్‌బెడ్‌రూం ఇళ్ల ఇచ్చారని, ఏడుసంవత్సరాలకు కొత్త రేషన్‌కార్డులు, నాలుగు సంవత్సరాలకు కొత్త పెన్షన్లు ఇచ్చిన ప్రభుత్వం దశాబ్ధి ఉత్సవాలు చేయడం విచిత్రంగా ఉందన్నారు. సాక్షాత్తు ముఖ్యమంత్రి కేసీఆర్ పోడు భూములకు పట్టాలు మీ ఊరికి వచ్చి ఇస్తామని 2018లో ఎన్నికల్లో హామీ ఇచ్చి గిరినులను మోసం చేశారని ఇప్పుడు కంటితుడుపు చర్యగా పట్టాలు ఇస్తామని పోడుకు రైతుబంధు ఇస్తామని నమ్మబలుకుతున్నారని అన్నారు. వీవోఏలు రోజుల తరబడి నిరాహారదీక్ష చేస్తే కనీసం చర్చలకు ఆహ్వానించకుండా విధుల నుంచి తొలగిస్తామని బెదిరించడం ఎంతవరకు సమంజసమని, సెక్రటరీల విషయంలో మొండిగా ప్రవర్తించిందని మండిపడ్డారు. ఇలా సర్వసభ్య సమావేశంలో ప్రజాప్రతినిధులు సంబంధిత అధికారులను సమస్యలపై నిలదియడంతో సర్వసభ్య సమావేశం వాడిగా సాగింది. ఈ సర్వసభ్య సమావేశంలో వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, కార్యదర్శులు పాల్గొన్నారు.



## అరేళ్ల చిన్నారిపై అఘాయిత్యం

ఖమ్మం రూరల్ ప్రభాతవార్త :

అభంశుభం తెలియని ఏ అరేళ్ళ చిన్నారిపై మరో మైనర్ యువకుడు అత్యాచారానికి ఒడిగట్టాడు. ఈ ఘటన ఖమ్మం రూరల్ మండల పరిధిలో వరంగల్ క్రాస్ రోడ్డులో బైపాస్ సమీపంలో వెంపటి నగర్‌లో చోటుచేసుకుంది. స్ధానికులు తెలిపిన వివరాల ప్రకారం ఆ ప్రాంతంలో కొన్ని బుడగ జంగాల కుటుంబాలు గుడిసెలు వేసుకుని జీవనం సాగిస్తున్నాయి. నాలుగు నెలల కిందట శాంత అనే మహిళ జనగాం జిల్లా స్టేషన్ ఘన్‌పూర్ నుండి ఇక్కడికి వచ్చి రోజువారి జాతకాలు చెప్పుకుంటూ నివాసం ఉంటుంది. తనకు మగపిల్లలు లేకపోవడంతో తన ఆడబిడ్డ కుమారుడు మేనల్లుడైన కొమరి కిరణ్(16)ను పెంచుకుంటుంది. లైంగికదాడికి గురైన బాలిక కుటుంబం వారంరోజుల కిందట తొర్రూర్ నుండి ఇక్కడికి వచ్చి గుడిసే వేసుకుని నివాసం ఉంటున్నారు. అందరూ జాతకాలు చెప్పడానికి వెళ్ళిపోగా బాలిక ఇంటి వద్ద పిల్లలతో ఆడుకుంటుంది. గమనించిన కిరణ్ బిస్కెట్ ప్యాకెట్ ఆశచూపి ఎత్తుకెళ్ళి చెట్లలో లైంగిక దాడికి పాల్పడ్డాడు. అనంతరం బాలికను ఇంటివద్ద దించి వెళ్లాడు. మధ్యాహ్నం ఇంటికి చేరుకున్న తండ్రికి బాలిక తనకు నొప్పి వస్తుందని రోదిస్తుండటంతో అనుమానం వచ్చి పరిశీలించడంతో లైంగిక దాడి జరిగినట్టు గుర్తించారు. పాపను ఆరా తీయగా కిరణ్‌ను చూపించింది. కోపోద్రిక్తుడైన బాలిక తండ్రి ఆ యువకుడిని చితకబాది పోలీసులకు అప్పగించాడు. ఇదిలా ఉండగా బాలికను ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి చికిత్స కోసం తరలించారు. ఈ క్రమంలో ఎవరూ పట్టించుకోలేదని బాలిక బందువులు ఆస్పత్రి వద్ద ఆందోళణ నిర్వహించారు. న్యాయం జరిగేలా చూస్తామని పోలీసులు హామీ ఇవ్వడంతో ఆందోళణ విరమించారు. బాలిక కుటుంబ సభ్యులు ఇచనఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితుడిపై ఫోక్సో కేసు నమోదు చేసినట్టు ఎస్ వెంకటకృష్ణ తెలిపారు.

## రామాలయం ఆధ్వర్యంలో ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన ర్యాలీ

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవములలో భాగంగా మంగళవారం శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానం నందు ప్లాస్టిక్ నిషేదంపై అవగాహన సదస్సు నిర్వహించారు. దేవదాయ శాఖ కమిషనర్ ఆదేశముల మేరకు మంగళవారం సాయంత్రం 5:30 నిమిషాలకు ఆలయం నుంచి పురవీధుల్లో ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. వేదపండితులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఒక క్వింటా గంజాయి పట్టివేత

-ఆదిలాబాద్‌కు చెందిన నలుగురు అరెస్ట్

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త:



భద్రాచలం ఏఎస్పి పారితోష్ పంకజ్, ఐపిఎస్ ఉత్తర్వుల మేరకు టాస్క్ ఫోర్స్, భద్రాచలం పోలీసులు సంయుక్త దాడులలో భాగంగా మంగళవారం మధ్యాహ్నం టాస్క్ ఫోర్స్ ఇన్స్‌పెక్టర్ బెల్లం సత్యనారాయణ, ఎస్‌ఐలు సురేష్, శ్రీకాంత్, పోలీస్ సిబ్బంది భద్రాచలం కూనవరం రోడ్డు సీఆర్‌పిఎఫ్ చెక్ పోస్ట్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా రెండు కార్‌లు ఒకదాని తర్వాత ఒకటి అనుమానాస్పదంగా వస్తుండడంతో గమనించి ఆపీ చెక్ చేయగా, ఒక్కొక్క కార్‌లో ఇద్దరు చొప్పున మొత్తం నలుగురు వ్యక్తులు 100 కిలోల గంజాయితో పట్టుబడ్డారు. వీరు ఆంధ్ర, ఒరిస్సా సరిహద్దులో గల సిలేరు వద్ద కొనుగోలు చేసి భద్రాచలం గుండా వెళ్తూ ఆదిలాబాద్‌లో గంజాయి వినియోగదారులకు అమ్ముటకు అక్రమంగా తరలిస్తుండా నలుగురిని పట్టుకోవడం జరిగింది. మరో తొమ్మిది మంది నేరస్థులు ఈ అక్రమ గంజాయి తరలింపులో పరారిలో ఉన్నారు. ఆదిలాబాద్‌కు చెందిన ఒక కార్‌పై మొహమ్మద్ అర్షద్ ఖాన్ అండ్ షేక్ అబ్దుల్‌లు, మరొక కార్‌లో రహమాన్ ఖాన్, కదం అభిజిత్‌లు 100 కేజీలతో పట్టుబడ్డారు. పట్టుబడిన గంజాయి విలువ మొత్తం రూ.20లక్షల వరకు ఉంటుంది. భద్రాచలంలో ప్రస్తుతం రెండు పోలీస్ చెక్ పోస్ట్ ఏర్పాటు చేసి గంజాయి అక్రమ రవాణా నిరోధించడంలో భద్రాచలం పోలీసులపై చేయి సాధించారు. భద్రాలచం టౌన్ సిఐ నాగరాజు కేసు నమోదు చేసి నలుగురు నిందితులను అరెస్ట్ చేయడం జరిగింది. గంజాయిని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన టాస్క్ ఫోర్స్, భద్రాచలం పోలీసులను ఏఎస్పీ పరితోష్ పంకజ్ ఐపీఎస్ అభినందించారు.

# టీఎస్పీపీఎస్సీలో జరిగిన అవినీతిపై సీబీఐ విచారణ జరిపించాలి

- బీఎస్పీ నాయకుల అక్రమ అరెస్టులను ఖండించాలి
- అరెస్టు చేసిన బీఎస్పీ నాయకులను వెంటనే విడుదల చేయాలి
- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్



*కొత్తగూడెం టౌన్, జూన్ 6 - ప్రభాతవార్త:* టీఎస్పీపీఎస్సీ లో జరిగిన అవినీతిపై సీబీఐ విచారణ జరిపించాలని, ప్రస్తుత టీఎస్పీఎస్సీ సభ్యులను తొలగించాలని, తర్వాతే గ్రూప్ 1 పరీక్షలు నిర్వహించాలని టీఎస్పీఎస్సీ సభ్యులను తొలగించాలని తర్వాతే గ్రూప్ 1 పరీక్షలు నిర్వహించాలని, టీఎస్పీఎస్సీ కారానయలయం ఎదుట శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్న బీఎస్పీ నాయకులను అక్రమంగా అరెస్టు చేసి జైలుకు తరలించడం హేయమైన చర్య అని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు. సోమవారం హైదరాబాద్‌లో అరెస్టు చేసిన బీఎస్పీ నాయకులను విడుదల చేయాలనే డిమాండ్‌తో మంగళవారం పార్టీ శ్రేణులతో కలిసి పోస్టాఫీస్ సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహం ఎదుట ప్లకార్డులతో నిరసన తెలిపారు. పేపర్ లీకేజీ జరిగిన 35 లక్షల మంది నిరుద్యోగుల జీవితాలతో ఆడుకుంటున్న టీఎస్పీఎస్సీ చైర్మన్ సభ్యులను తొలగించకుండా మళ్లీ వాళ్లతోనే పరీక్షలు నిర్వహించడం వల్ల నిరుద్యోగులు ఆవేదన చెందుతున్నారని అన్నారు. అయినా ప్రభుత్వం మొండిగా వాళ్లతోనే పరీక్షలు నిర్వహించడం సరైంది కాదన్నారు. రూ.35 లక్షల మంది నిరుద్యోగులు రోడ్డున పడ్డ టీఎస్పీఎస్సీ వ్యవహారంపై సీఎం కేసీఆర్ ఇప్పటికీ ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. ఈ లీకేజీ కుంభకోణంలో కేసీఆర్ కుటుంబ సభ్యుల పాత్ర ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సలహాదారు గంధం మల్లికార్జున్‌రావు, బీఎస్పీ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు సాయి, శనిగరపు నిరంజన్ కుమార్, మాలోత్ వీరు నాయక్, అసెంబ్లీ అధ్యక్షుడు నాగుల రవికుమార్‌లు పాల్గొన్నారు.

## ధరణి ఉద్యోగుల నూతన సంఘం జిల్లా అధ్యక్షుడిగా భగత్

*పాల్వంచ, జూన్ 6 - ప్రభాతవార్త:*



మండల కేంద్రాల్లో ధరణి ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్న టువంటి కే.భగత్‌ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ధరణి ఆపరే టర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నుకున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ దశాబ్ద ఉత్సవాల్లో బాగంగా జూన్ 4న తెలంగాణ భవన్‌లో ధరణి ఉద్యోగులు సమావేశమై నూతన సంఘాన్ని నియమించుకున్నారు. రాష్ట్ర గౌరవ అధ్యక్షుడుగా బీఎస్సార్ పార్టీ కార్యదర్శి రూప్‌సింగ్‌ను ఎన్నుకున్నట్లు తెలిపారు. టీఎస్ఎస్ చైర్మన్ జగన్‌రావు, బీడీఎల్ ఎంప్లాయిస్ చైర్మన్ ధనకర్ణచారీ, అధ్యక్షుడుగా డి.అశోక్, ఉపాధ్యక్షులుగా ఆర్. సాయిబాబా, ప్రధాన కార్యదర్శిగా అనిత, హిమేష్ కుమార్, గౌరవ సలహాదారులుగా శ్రీధర్‌ను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో డీసీలు, ఎఫ్‌టీఎస్‌లో అన్ని జిల్లా ధరణి ఆపరేటర్లు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు చెక్కులు అందజేసిన ఎస్పీ

*కొత్తగూడెం క్రైం, జూన్ 6 - ప్రభాతవార్త:*



వివిధ అనారోగ్య సమస్యలతో మరణించిన వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం, జిల్లా హోంగార్డు ఆఫీసర్స్ లో అనారోగ్య సమస్యలకు చికిత్స నిమిత్తం మెడికల్ గ్రాంట్, మ్యారేజ్ గ్రాంట్‌లను జిల్లా ఎస్పీ వినీత్ అందించారు. ఇందులో భాగంగా అనారోగ్య కారణంగా మరణించిన ఎస్‌డీ యూసఫ్ బార్య అమ్మని బేగంకు రూ.15 వేలు, ఉమెన్ హోంగార్డు హైమావతి కుమార్తె లక్ష్మీదుర్గకు రూ.15 వేలు, హోంగార్డు కోటేష్‌భార్య కవితకు రూ.20 వేలు, మెడికల్ గ్రాట్యుటీ కింద వెంకటకృష్ణకు రూ.10 వేలు, కే.రహీంకు రూ.10 వేలు, మ్యారేజ్ గ్రాంట్ కింద చంద్రుకు రూ.5 వేలు అందించారు. ఈ కార్యక్రమంలో రిజర్వు ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ (హోంగార్డ్స్) ఓ.సుధాకర్‌రావు, హోంగార్డ్స్ ఇంచార్జి హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, జిల్లా హోంగార్డ్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వి.సత్యనారాయణ, అసోసియేషన్ సభ్యులు, హోంగార్డులు, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# పట్టణ పేదలకు ఉపాధిహామీ పథకం కోసం ఉద్యమిద్దాం

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు



*కొత్తగూడెం మున్సిపాలిటీ, ప్రభాతవార్త:* పట్టణ ప్రాంతాల్లో నివసిస్తున్న పేదలకు గ్రామీణ ఉపాధి హామీ పథకం తరహాలో పట్టణ ఉపాధి చట్టం చేయాలని కేంద్రంపై పోరాడేందుకు సిద్ధం కావాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. జూన్ 11వ జిల్లా కేంద్రంలో సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ప్రజాగర్జన బహిరంగ సభ ప్రచారంలో భాగంగా మంగళవారం కొత్తగూడెం పట్టణ పరిధిలోని రామవరం ప్రగతినగర్, బూడిదగడ్డ, ప్యూన్‌బస్తీ, చిట్టిరామవరం, మేషన్ కాలనీ, ఎస్‌సీబీ నగర్, పాతకొత్తగూడెం తదితర ప్రాంతాల్లో సమావేశాలు నిర్వహించారు. ప్రజా సమస్యల పరిష్కారం, కేంద్ర, రాష్ట్ర పాలకుల ఎన్నికల హామీల అమలు, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ ఎజెండాగా బహిరంగ సభ నిర్వహిస్తున్నామని, బీజేపీ పాలనలో ప్రజల్లో అభద్రతా భావం నెలకొందని, ఈ పరిస్థితిలో ప్రజలందరూ ఏకమై దేశాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ నెల 11న కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో లక్ష మందితో రాష్ట్ర స్థాయి ప్రజాగర్జన బహిరంగ సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. పార్టీలు, సంఘాలకు అతీతంగా ప్రజలు కార్మికులు, ఉద్యోగులు తరలిరావాలని పిలుపునిచ్చారు. సాబీర్‌పాషా, వై.శ్రీనివాస్‌రెడ్డి, కంచర్ల జమలయ్య, బోయిన విజయకుమార్, మాచర్ల శ్రీనివాస్, భూక్యా శ్రీనివాస్, సత్యనారాయణ చారీ, మునిగడప వెంకటేశ్వర్లు, పద్మ పాల్గొన్నారు.






## సాయి మృతికి నివాళులర్పించిన చీమల

*ఇల్లెందు రూరల్, జూన్ 6 - ప్రభాతవార్త:*



ఇల్లెందు మండలంలోని సుదిమళ్ల గ్రామంలో చింత సాయి ప్రమాదశాత్తు బావిలో పడి మరణించడం జరిగింది. ఈ సంఘటన తెలుసుకున్న ఇల్లెందు నియోజకవర్గ అభ్యర్థి కాంగ్రెస్ పార్టీ చీమల వెంకటేశ్వర్లు ఆ కుటుంబాన్ని పరామర్శించి అధైర్య పడవద్దని ధైర్యంగాఉండాలని, తోచినంత సహాయాన్ని పార్టీ అందిస్తుందని ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు. ఇదే సందర్భంలో ఒడ్డుగూడెం గ్రామ పంచాయతీలోని నెహ్రూ నగర్ గ్రామంలో ఇటీవల పీసా చైర్మన్ సోలం జనార్ధన్ మాతృమూర్తి సోలం చుక్కమ్మ మరణించడం జరిగింది. దశదిశా కార్యక్రమాన్ని సందర్శించి మంచి చెడు విషాలను తెలుసుకున్నారు. వల్లాల రాజయ్య, దొడ్డా డానియేల్, గడ్డి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పాపకొల్లు ఆటో వర్కర్స్ యూనియన్ నూతన అధ్యక్షుడిగా మహేష్

*జూలూరుపాడు, జూన్ 6 - ప్రభాతవార్త:*



పాపకొల్లు ఆటో వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పత్తిపాటి మహేష్, కార్యదర్శిగా గార్లపాటి వీరభద్రం ఎన్నికయ్యారు. వీరితో పాటు వైస్ ప్రెసిడెంట్‌గా మోదుగు దానియేల్, కోశాధికారిగా కనకపుడి నరసింహారావు, నిమ్మటూరి లచ్చయ్య, బుడెన్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై సమిష్టిగా కృషి చేసి ఆటో కార్మికలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటామని, తమపై నమ్మకం ఉంచి ఎన్నుకున్న పాపకొల్లు అడ్డ కార్మికులకు ధన్యవాదాలు తెలిపారు.

## ఆయుర్వేదిక్ వైద్య సేవలను వినియోగించుకోవాలి : డాక్టర్ శ్రీదేవి

*జూలూరుపాడు, జూన్ 6 - ప్రభాతవార్త:*



స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందిస్తున్నటువంటి ఆయుర్వేదిక్ వైద్య సేవలను మండలంలోని ప్రజలు వినియోగించుకోవాలని పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ రాకేష్, ఆయుర్వేదిక వైద్యాధికారి డాక్టర్ శ్రీదేవిలు అన్నారు. మంగళవారం నాడు ఆమె విధుల్లో చేరారు. ఇక నుంచి పీహెచ్‌సీలో ఆయుర్వేదిక్ వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని, ప్రజలు గమనించాలని చెప్పారు.

## బాధిత కుటుంబానికి ఆత్మీయ పరామర్శ

*మొగుళ్లపల్లి, జూన్06, ప్రభాతవార్త*

మండలంలోని పర్లపల్లి, పాత ఇస్సీపేట గ్రామాలకు చెందిన దిండిగాల నారాయణ, బొచ్చు సరిత ఇటివల మరణించగా వారి కుటుంబాలను తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమీషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్‌రావు మంగళవారం పరామర్శించారు. ఆయన వెంట సర్పంచ్‌లు కొడారి సునితరమేష్, బొచ్చు సరళశ్రీనివాస్, ఎంపిటీసీ ఎర్రబెల్లి వనితపున్నంచందర్, ఉప సర్పంచ్ స్వామి, నాయకులు లక్ష్మణ్, కమలాకర్, గాజుల మల్లయ్య, భాస్కర్, అయిలయ్య, శంకర్, సదయ్య, నరేందర్, మల్లయ్య, కాశీ పాల్గొన్నారు.

# భూసార పరీక్షలకు మంగళం



## పంటల దిగుబడిపై ప్రభావం

## ఆందోళన చెందుతున్న రైతులు

<u>కరకగూడెం,భాతవార్త:</u>

జిల్లాలో వ్యవసాయమే ప్రధాన జీవనాధారం సాగు పై ప్రత్యేక్షంగా,పరోక్షంగా 75 శాతం మంది ఆధారపడుతున్నారు.ఇంతటి కీలకమైన వ్యవసాయం పై పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారు.భూసార పరీక్షలను పట్టించుకునే నాధుడే కరువయ్యాడు సాదారణంగా జిల్లాలో వరి ఎక్కువగా సాగు చేస్తున్నారు .వేరుశనగా, మొక్కజొన్న, అపరాలు చిరుధాన్యాలు తరువాతి స్థానంలో ఉంటాయి.మరోవైపు ఉద్యాన పంటలకు అవకాశాలు తక్కువే,వివిధ ప్రాంతాల్లోని వ్యవసాయ భూముల్లో సారం తక్కువగా ఉంది కొన్ని చోట్ల చౌడునేలలు కూడా ఉన్నాయి. ఈ పరిస్తితుల్లో భూసారమాధారంగా పంటలు సాగు చేస్తేనే అన్నదాతకు ఆధాయం సమకూరుతుంది.లేదంటే నష్టపోవాల్సిందే గత ఏడాదినుంచి నిధులు లేమితో భూసార పరిక్షలు నిలిపివేశారు.ఫలితంగా రైతులు దిక్కు తోచని స్థితిలో ఉన్నారు.

**నష్టపోవాల్సిందేనా :** రైతు ప్రయోజానాలు సాగు భూముల మనుగడ కాపాడేందుకు ప్రభుత్వమే ఉచిత భూసార పరీక్షలు చేయించింది.జిల్లాలో వివిధ ఆవార వాణిజ్య ఉద్యాన పంటల సాగు చేస్తున్నారు ఏటా మార్చి చివరికి పంటలన్ని చేతికి వస్తాయి.ఏప్రిల్,మే నెలల్లోనే భూములు ఖాళిగా ఉంటాయి,ఆ సమయంలోనే భూసార పరిక్షలు చేసేవారు.రైతుల పొలాల నుంచి వ్యవసాయ అధికారులు మట్టి నమూనాలు సేకరించి కొత్తగూడెం పరిశోధన కేంద్రానికి పంపించే వారు.వాటిని పరిక్షించి భూమి సారం ఏమేరకు ఉంది సారం పెంచేందుకు ఎలాంటి ఎరువులు వాడలి. ఏఏ పంటలు సాగు చేయవచ్చని విరాలతో రైతులకు ప్రత్యేక కార్డులు ఇచ్చేవారు.కాని జిల్లాలో రెండేళ్ల నుంచి ఈ ప్రక్రియ నిలిచి పోయింది.నిధుల లేమి కారణంగా ప్రభుత్వం దీని ఊసెత్తడం లేదు.ప్రస్తుతం ఖరీఫ్ సీజన్మరోనెలరోజులలో ప్రారంభం కానుంది.సాగుకు రైతలు సిద్ధంమవుతున్నారు.భూసారం గురించి తెలియక పోవడంతో ఎలాంటి పంటలు వేయాలి ఏఏ ఎరువులు వాడాలి అన్న సందేశాలు వ్యక్తం చేస్తున్నారు.భూములు మనుగడకోసం రైతులే స్వంతంగా భూసార పరిక్షలు చేయించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.భూసార పరీక్ష ఆధారంగా ఎరువులు వాడితే దిగుబడులు బాగా వస్తాయని చెబుతున్నారు.కానీ చాలా మంది రైతులు ఎరువుల వ్యాపారుల సలహాలతో సాగు చేస్తున్నారు.దీంతో దిగుబడి తగ్గి నష్టపోతున్నారు.ఈ నేపధ్యంలో ప్రభుత్వమే



స్పందించి భూసార పరీక్షలు చేయాలని రైతులు కోరుతున్నారు.

**నిధుల కొరత :** కేంద్ర ప్రభుత్వ నిధులతో భూసార పరీక్ష కేంద్రాలు రైతులకు సేవలందిస్తున్నాయి.జిల్లాలో కొత్తగూడెం వద్ద భూసార పరీక్ష కేంద్రం ఉంది వాటి ద్వారా ఏటా కనీసం 30 వేల నమూనాలు సేకరించి పరీక్షించే వీలుంది కేంద్రం నుంచి నిధులు నిలిచి పోవడంతో నమూనాల పరీక్షలు అటకెక్కాయి.కనీసం సంచార ప్రయేగశాల వాహన నిర్వాహణకు నిధులు లేక పోవటం గమనార్హం ఇప్పటి వరకు ఒక్క నమూనాకూడా అధికారులు సేకరించ లేదు.ప్రస్తుతం ఈ సిబ్బంది రైతుభరోసా కేంద్రాల్లో విధులు నిర్వర్తిస్తున్న గ్రామ సచివాలయం ఉద్యోగులకు శిక్షణ ఇస్తున్నారు..

**దిగుబడి తగ్గుతోంది.**

**రైతు బైరిశెట్టి చిరంజీవి**

**కరకగూడెం.**



నాకు 3ఎకరాల భూమి ఉంది.ఏటా నీరు మట్టి నమూనాలు అధికారులు తీసుకొని పరీక్షించి వాటి పత్రాలు చేతికిచ్చే వారు.నేలలో సారం ఎంత ఉంది.ఏపంట వేస్తే ఎంత దిగు బడి వస్తుంది.ఎరువులు ఎంత మేర వేయాలని అంశాన్ని వివరించే వారు.కానీ గత ఏడాది నుంచి నమూనాల సేకరణ నిలిచి పోయింది.దీంతో పంట దిగుబడి తగ్గి పోయింది.

**ఖర్చులు పెరుగుతున్నాయి**

**రైతు ముంజాల చిన్నమల్లయ్య కరకగూడెం**



గతంలో పొలంలో మట్టితీసి పరీక్షలు చేసి పత్రాలు ఇచ్చేవారు.వాటి ఆధారంగా ఎరువును వాడేవాళ్లం గత సంవత్సరం భూసార పరీక్షలు నిర్వహించ లేదు.దీంతో ఎక్కువ మేతాదులో ఎరువులు వాడి అధికంగా ఖర్చులు చేయాల్సి వచ్చింది.ఈ ఏడాదైనా భూసార పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలి.

**అనుమతి రాలేదు.**

**చటర్జీ వ్యవసాయ అధికారి కరకగూడెం**

కేందం నుంచి నిధులు నిలిచి పోయాయి ఉన్నతాధికారుల నుంచి ఎలాంటి ఆదేశాలు లేక పోవడంతో నమూనాల సేకరణ పరీక్షల నిర్వాహణ తాత్కాలికంగా నిలిశాము,ప్రస్తుతానికి మండలానికి ఒక రైతు భరోసా కేంద్రాన్ని ఎంపిక చేసి అక్కడి సిబ్బందికి శిక్షణ ఇస్తున్నాము రైతులు స్వతహాగా నమూనాలు తీసుకొస్తే పరీక్షా కేంద్రానికి పంపిస్తాము..

## కార్యకర్తలే శ్రీరామరక్ష

### -సీఎం కేసీఆర్‌తోనే సమగ్ర అభివృద్ధి

### -మణుగూరు బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధుల సమావేశంలో ప్రభుత్వ విప్ రేగా

<u>మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 6:</u>



కార్యకర్తలే బీఆర్ఎస్ పార్టీకి శ్రీరామరక్ష అని, భవిష్య త్తు బీఆర్ఎస్‌దే అని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతా రావు అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు కిన్నెర కళ్యాణ మండపంలో జరిగిన సమితి సింగారం గ్రామపంచాయతీ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సీఎం కేసీఆర్‌తోనే సమగ్ర అభివృద్ధి సాధ్యమని అన్నారు. ప్రతి కార్యకర్త బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా ముందుకెళ్లాలన్నారు. ప్రతి గ్రామంలో ప్రజా సంక్షేమ, అభివృద్ధి పథకాలను గడప గడపకు తీసుకెళ్లాలన్నారు. అభివృద్ధిని చూసి ఇతర పార్టీలు బురద చల్లే ప్రయత్నం చేస్తున్నాయని వాటికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. కార్యకర్తలు పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు కష్టపడాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, కత్తి రాము, రామిరెడ్డి, మాధవి, శ్రీను, వట్టం రాంబాబు, నూకారపు రమేష్, చెన్నకేశవులు, కుంట లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనుల అభివృద్దే ప్రభుత్వ ధ్యేయం

### -దళారులను నమ్మి మోసపోవద్దు

### -రైతుబంధు,రైతుబీమా వర్తింపజేస్తాం

<u>అశ్వాపురం,జూన్06,ప్రభాతవార్త.</u>



గిరిజనుల అభివృద్దే రాష్ట్రప్రభుత్వ ధ్యేయమని,దశాబ్ది ఉత్సవాలలోపే వారికి అసైన్‌మెంట్ పట్టాలు అందజేస్తామని భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి,ప్రభుత్వవిప్ పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు అన్నారు.మంగళవారం తహశీల్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన రెవెన్యూ సదస్సులో వారు మాట్లాడారు. తుమ్మలచెరువు, వెంకటాపురం, మామిళ్ళవాయి గ్రామాల ప్రజల చిరకాలవాంఛ సర్వేనెంబర్ 27మరియు71లోని 653ఎకరాల ప్రభుత్వభూమిని 394మంది రైతుల పేరిట అసైన్‌మెంట్ పట్టాలు జారీ చేసేందుకు ఆన్‌లైన్ ప్రక్రియకు రెవెన్యూ సదస్సు ప్రాంతంలోనే ఐదు మీసేవ కేంద్రాలను తరలించారు.గిరిజనులు సాగుచేసుకుంటున్న భూములకు 2009లో కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనులకు పాసుపుస్తకాలు జారీచేయగా తెలంగాణ ప్రభుత్వం రద్దుచేసింది.భూసమస్యను రేగా కాంతారావు కేసీఆర్ దృష్టికి తీసుకెళ్ళి అటవీ-రెవెన్యూ అధికారులచే ఉమ్మడి సర్వే నిర్వహించగా ఫారెస్ట్ అధికారులు మాభూమి కాదని తేల్చడంతో గిరిజనులకు అసైన్‌మెంట్ పట్టాలు జారీచేసేందుకు కార్యాచరణ సులభతరమైనట్లు కలెక్టర్ తెలిపారు.రెండు సర్వేనెంబర్ల భూములకు రైతుబంధు రైతుబీమా వర్తింపజేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ఆన్‌లైన్ కౌంటర్‌లను పరిశీలించి, రైతులందరి ఆన్‌లైన్ ప్రక్రియ పూర్తయ్యేవరకు కేంద్రాలను ఇక్కడే కొనసాగించాలని ఆదేశించారు.అవే సర్వేనెంబర్లలో భూములువుండి గతంలో దరఖాస్తు చేసుకోనివారుంటే ప్రత్యేక కౌంటర్‌లో దరఖాస్తు చేసుకోవాలని,దిగులు చెందాల్సిన పనిలేదని స్పష్టం చేశారు.ఇదేప్రాంతంలోని సర్వేనెంబర్ 19లో 40మంది రైతులు సాగుచేసుకుంటున్నామని దరఖాస్తు చేశారని దానిని పరిశీలిస్తామని తెలిపారు.

**నెల్లిపాక రెవెన్యూ గ్రామరైతుల వినతి :** నెల్లిపాక రెవెన్యూ గ్రామపరిధిలోని రైతులు తుమ్మల చెరువు ఆయకట్టు కింద 60యేండ్లకు పైబడి సాగుచేసుకుంటున్న బ ా వ ు ల క ం అసైన్‌మెంట్ పట్టాలు లేక,ధరణి పోర్టల్‌వల్ల ఎలాంటి ఆధారాలు లేక ధాన్యం అమ్ముకునేటప్పుడు నానా తంటాలు పడుతున్నామని, సాగుచేస్తున్న భూములను సర్వేచేయించి అసైన్‌మెంట్ పట్టాలు జారీచేయాలని కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం జెడ్‌పీటీసీ సూదిరెడ్డి సులక్షణ,తుమ్మలచెరువు ఎంపీటీసీ తాటి పూజిత, వెంకటాపురం, తుమ్మలచెరువు సర్పంచులు మడకం సాధు,బండ్ల సంధ్యారాణి,ఆర్‌డీఓ రత్నకళ్యాణి, తహశీల్దార్ ఎం.ఎ కృష్ణ,ఆర్ఐలు రాజేశ్వరరావు, నాగమణి ఇతరశాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు గిరిజనులు పాల్గొన్నారు.

# తెలంగాణలో పారిశ్రామిక ప్రగతి ఉత్సవం

**-దశాబ్ది ఉత్సవాలలో పరిశ్రమల దినోత్సవం చేసుకోవడం సంతోషకరం**

**-తెలంగాణ వచ్చిన 9 ఏళ్ళలో 23వేలకు పైగా కొత్తపరిశ్రమలు, 17లక్షలమందికి పైగా యువతకు ఉపాధి**

**-ఒకప్పుడు పరిశ్రమల విద్యుత్ ఇవ్వలేక పవర్ హాలిడే ప్రకటించిన సందర్భాన్ని చేసుకోవాలి**

**-నేడు పరిశ్రమలకు నిరంతర విద్యుత్‌తో పాటు, స్వేచ్ఛగా వ్యాపారాలు చేసుకునేందుకు ప్రభుత్వం ప్రోత్సాహం**

**-రాష్ట్ర ఫాక్స్‌కన్ స్థాపన వల్ల ఏకకాలంలో 1లక్ష ఉద్యోగాలు ..**

**-దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఐటీ హబ్‌లో జరిగిన తెలంగాణ పారిశ్రామిక ప్రగతి ఉత్సవాలలో మాట్లాడిన మంత్రి పువ్వాడ**





ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసిఆర్ నేతృత్వంలో పారిశ్రామిక ప్రగతి అద్భుతంగా కొనసాగుతుందని, దేశంలోనే తెలంగాణ ప్రత్యేక స్థానం కైవసం చేసుకుందని రాష్ట్ర రవాణా శాఖ పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ఖమ్మం ఐటీ హబ్‌లో జరిగిన తెలంగాణ పారిశ్రామిక ప్రగతి ఉత్సవానికి రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. తొలుత వీడీవోస్ క్యాంపు కార్యాలయం నుండి ఐటీ హబ్ వరకు మోటార్ సైకిల్‌పై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటీ హబ్‌లో ఏర్పాటు చేసిన సభలో మంత్రి పువ్వాడ మాట్లాడుతూ .. ఒకప్పుడు తెలంగాణ పరిశ్రమలకు నీళ్ళు, కరెంటు లేక పరిశ్రమలు మూసేసిన రోజుల నుండి నేడు అనేక రంగాల్లో సామాన్యులు సైతం పరిశ్రమలు నెలకొల్పి విజయవంతం అయ్యారని అన్నారు. నూతనంగా పరిశ్రమలు ఏర్పాటు చేసుకున్న వారికి నేడు 24 గంటలు పరిశ్రమ నడిపే విధంగా అన్ని సౌకర్యాలు కల్పించింది తెలంగాణ ప్రభుత్వం అని అన్నారు. తెలంగాణలో పరిశ్రమ స్థాపించాలంటే ఆఫీసుల చుట్టూ తిరిగే అవసరం లేకుండా టీఎస్ ఐ పాస్ ద్వారా 15 రోజులలో అన్ని అనుమతులు లభించే విధంగా పారిశ్రామిక విధానంను ముఖ్యమంత్రి కేసిఆర్ రూపొందించారని పేర్కొన్నారు. తెలంగాణ వచ్చినప్పటి నుండి 9 ఏళ్ళలో 23 వేలకు పైగా కొత్త పరిశ్రమలు, 17 లక్షల మందికి పైగా యువతకు ఉపాధి అవకాశాలు లభించాయని వివరించారు. ఒకప్పుడు వారంలో కేవలం 4 రోజులు పరిశ్రమలు నడుపుకుని మిగతా మూడు రోజులు పవర్ హాలిడే ప్రకటించిన అంశాన్ని గుర్తు చేశారు. గ్రానైట్ పరిశ్రమను కడుపులో పెట్టుకుని కాపాడుకున్నది ఒక్క తెలంగాణ ప్రభుత్వం మాత్రమే అని అన్నారు. మొన్ననే యూకే, యూఎస్ వెళ్ళి అక్కడ ఉన్న అనేకపరిశ్రమ సీఈవోలను అధినేతకు కలిసి తెలంగాణ రాష్ట్రంలో ఉత్పన్నమవుతున్న పారిశ్రామిక వృద్ధి, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారంను వివరించి వారిని ఆకర్షించారని, మరో 40వేల నూతన ఉద్యోగ అవకాశాలు రానున్నాయని పేర్కొన్నారు. బహుళజాతి ఎలక్ట్రానిక్స్ కాంట్రాక్ట్ తయారీ కంపెనీ ఫాక్స్‌కాన్ టెక్నాలజీ గ్రూప్ తెలంగాణ తయారీ ప్లాంట్‌ను ప్రారంభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఫాక్స్‌కాన్ క్లయింట్‌లలో ఆపిల్, మైక్రోసాఫ్ట్ మరియు సోనీ వంటి ప్రపంచంలోని కొన్ని అతిపెద్ద టెక్నాలజీ కంపెనీలు ఉన్నాయని, యాపిల్ యొక్క అతిపెద్ద సరఫరాదారు ఫాక్స్‌కాన్ అని రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమ రంగంలో పెద్ద విజయంగా అభివర్ణించారు. ఫాక్స్‌కాన్ మాన్యుఫ్యాక్చరింగ్ ప్లాంట్ ద్వారా 1 లక్ష ఉద్యోగాలు సృష్టించడంతో పాటు, బలమైన ఎలక్ట్రానిక్స్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌గా తెలంగాణ ద్వారా నిలిచిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు, పెట్టుబడులకు రోజురోజుకు క్రేజీ పెరుగుతోందని, రాష్ట్ర ఏర్పాటు నుండి ఇంతింతై పెరుగుతూ ఇప్పటికే రూ.2.6లక్షల కోట్ల పెట్టుబడులు వెల్లువెత్తినట్లు రికార్డులు చెబుతున్నాయన్నారు. దీంతో తెలంగాణ ప్రైవేటు రంగంలో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు విస్తృతమయ్యాయని, ఇదే విషయాన్ని తాజాగా సూక్ష్మ, చిన్న, మధ్యతరహా ఎగుమతుల ప్రోత్సాహక మండలి (ఎంఎస్ఎంఈ) నివేదిక వెల్లడించిందన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వంలో తెలంగాణకు దేశంలో ఏ రాష్ట్రంలో లేని పారిశ్రామిక విదానం తీరును మరోసారి జాతీయ స్థాయిలో ఎలుగెత్తిచాటిందన్నారు. ప్రగతి పథంలో వ్యవసాయ, అనుబంద రంగాలతో పాటు, ఐటీ రంగం అద్భుతంగా పురోగమిస్తున్నదని, ఈ ఏడాది 17.53 లక్షల ఉద్యోగాల కల్పన జరిగినట్లు చెప్పారు. ప్రత్యక్ష ఉద్యోగాల కల్పనే కాకుండా పరోక్షంగా మరికొన్ని లక్షల ఉద్యోగాలు తెలంగాణలో సాకారమయ్యాయని, ఈ ఆర్ధిక ఏడాది ముగింపు అంశాల్లో భాగంగా వెల్లడిస్తున్నాయని, దేశంలో జాతీయ స్థాయిలో జీడీపీ తగ్గుముఖం పడుతున్న తరుణంలో తెలంగాణలో 2.2 శాతం వృద్ధిరేటు సాధ్యమైందన్నారు. పెట్టుబడుదారులకు కేరాఫ్‌గా మారిన తెలంగాణ 2021 -2022లో 150 శాతం వృద్ధి సాకారమవ్వగా, 2020 -2021లో రూ.31,274 కోట్ల పెట్టుబడులు తెలంగాణకు పరుగులు తీశాయన్నారు. 2021 -2022లో రూ.76,568 కోట్ల పెట్టుబడులు వచ్చి 3.71లక్షలుగా ఉన్న ఐటీ ఉద్యోగుల సంఖ్య 7లక్షలకు చేరుకుందని, 2014 -2015లో రాష్ట్ర ఐటీ ఎగుమతుల విలువ రూ.66,276 కోట్లుగా ఉండగా, 2021 -2022 నాటికి రూ.1,45,522 కోట్లకు చేరుకున్నదన్నారు. పారదర్శక విదానాలు సుస్థిర ప్రగతి, విదానాల అమలులో వేగం, పాలనలో మరింత వేగం వంటివి పెట్టుబడులకు ఉచితంగా నిలుస్తున్నాయని, తెలంగాణ రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతి పరుగులు పెడుతోందని వివరించారు. ఐటీ, పరిశ్రమల శాఖ కేటిఆర్ సారధ్యంలో రోజుకో రికార్డును సొంతం చేసుకుంటుందని, పెట్టుబడుల సాధన, పరిశ్రమల వ్యవస్థాపన, ఉపాధి కల్పనలో జెట్ వేగంతో దూసుకుపోతుందని స్పష్టం చేశారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని ఏకపక్ష గవాక్ష అనుమతులతో సరికొత్త రికార్డులను సొంతం చేసుకున్నారు. అనంతరం ఉత్తమ పారిశ్రామిక, వత్తలకు ప్రశంసా పత్రాలు, మెమొంటోలు ఇచ్చి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తాతా మధు, విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, మేయర్ పునుకొల్లు నీరజ, జడ్పీచైర్మన్ లింగాల కమల్‌రాజ్, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, సుడా చైర్మన్ విజయ్‌కుమార్, ఎమ్మెల్యే రాములునాయక్, జిల్లా కలెక్టర్ వీ.పీ.గౌతమ్, మున్సిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, పరిశ్రమల శాఖ, జీఎం అజయ్‌కుమార్, వివిద కంపెనీల సీఈవోలు అధికారులు ఉన్నారు.




## ప్రజా రవాణా రంగం ఆర్టీసీలను బలోపేతం చేయాలి

**-రవాణారంగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి**

**-రవాణా రంగ కార్మికుల సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షులు తోకల బాబు**

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:



ప్రజా రవాణా రంగం ఆర్టీసీలను విస్తరించి బలోపేతం చేయాలని, దేశవ్యాపనంగా రవానా రంగంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, అఖిల భారత రోడ్డు రవానా కార్మికుల సమాఖ్య(ఏఐఆర్‌టిడబ్ల్యూఎఫ్) ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు తోకల బాబు డిమాండ్ చేశారు. అకిల భారత రోడ్డు రవానా కార్మికుల సమాఖ్య ఆవిర్భవించి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మంగళవారం ఉదయం ఖమ్మంలోని సిహెచ్.రామయ్య స్మారక భవనం వద్ద గుండు మాధవరావు అధ్యక్షతన ఏర్పాటైన కార్యక్రమంలో ఆవిర్భావ వేడుక నిర్వహించారు. ఏఐఆర్‌టిడబ్ల్యూఎఫ్ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు తోకల బాబు జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రవాణా రంగ కార్మికుల ఐక్యత కోసమే ఏఐఆర్‌టిడబ్ల్యూఎఫ్ ఆవిర్భవించిందని, రవాణా రంగ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం దేశవ్యాప్త ఆందోళనలు నిర్వహించిందని తెలిపారు. దేశాభివృద్ధిలో కీలక భూమిక పోషిస్తున్న రవానా రంగ కార్మికుల సమస్యలన్నీ వెంటనే పరిష్కరించాలని, ప్రజా రవాణా రంగం ఆర్టీసీలను విస్తరించి, బలోపేతం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఖమ్మం రీజయన్ కార్యదర్శి పిట్టల సుధాకర్, ఖమ్మం డిపో కార్యనిర్వాహక అధ్యక్షులు గుర్రం రామారావు, నాయకులు ఎం.రాంబాబు, సిహెచ్.సీతారాములు, శివారెడ్డి, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.






# ప్రమాద బాధితులను పరామర్శించిన రేగా

అశ్వాపురం,జూన్06,(ప్రభాతవార్త).

ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాళహస్తి వద్ద గతనెలలో జరిగిన రోడ్డుప్రమాదంలో గాయపడి ప్రైవేటు హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ అశ్వాపురంలోని ఇంటివద్ద చికిత్స విశ్రాంతి పొందుతున్న కొప్పుల శ్రీను,నాగమణి దంపతులను మంగళవారం ప్రభుత్వవిప్ పినపాక శాసనసభ్యులు రేగా



కాంతారావు పరామర్శించారు.వారికి అండగా వుంటామని భరోసా కల్పించారు.పరామర్శించిన వారిలో జెడ్పీటీసీ సూదిరెడ్డి సులక్షణ, వైస్ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం,బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్,అశ్వాపురం ఉపసర్పంచ్ చందూలాల్, సత్యనారాయణ, సూదిరెడ్డి గోపాలకృష్ణారెడ్డి వున్నారు.

## టీబీజీకేఎస్‌కు సామా శ్రీనివాసరెడ్డి రాజీనామా

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 6:



తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్)కు రాజీనామా చేసినట్లు మణుగూరు ఏరియా ఆ సంఘం 11మెన్ కమిటీ సభ్యులు సామా శ్రీనివాసరెడ్డి చేసినట్లు తెలిపారు. ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడారు. మణుగూరు ఏరియా వైస్ ప్రసిడెంట్‌గా, 11మెన్ కమిటీ సభ్యులుగా సుదీర్ఘంగా పని చేశానన్నారు. నిరంతరం కార్మిక సమస్యలు అధికార యంత్రాంగం దృష్టికి సమస్యలు తీసుకెళ్లి పరిష్కరింపజేశానని, అదేవిధంగా కార్మిక వర్గం తనకు సహాయ సహకారాలు అందించారని తెలిపారు. ఇటీవలే సింగరేణి ఉద్యోగ పదవీ విరమణ చేశానని తాను తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘంకు, తన పదవికి స్వచ్ఛందంగా వైదొలుగుతున్నానన్నారు. తన రాజీనామాను కేంద్ర నాయకత్వం ఆమోదించాలని ఆయన కోరారు.

## మణుగూరులో గడప గడపకు కాంగ్రెస్

మణుగూరు రూరల్,జూన్ 06 (ప్రభాతవార్త):



మణుగూరు మండలం విప్పల సింగారం గ్రామ పంచాయితీలో భారత్ జోడో యాత్రకు సంఘీబావం తెలుపుతూ మండల నాయకులు పిరినాకి నవీన్ ఆధ్వర్యంలో నియోజకవర్గ కోర్డినేటర్ కాటిబోయిన నాగేశ్వరావు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు గడప గడపకు వెళ్లి గ్రామస్తులకు కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులను వివరించారు. బిఆర్ఎస్,బిజెపి దుర్మార్గపు పాలనను అంతమోదించాలని రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిస్తే రైతులకు వరంగల్ డిక్లరేషన్,నిరుద్యోగులకు హైదరాబాద్ డిక్లరేషన్ అంతేకాకుండా రూ.500కు గ్యాస్,రైతురుణ మాఫీ, గిట్టుబాటు ధర,2 లక్షల ఉద్యోగాలు ,నిరుద్యోగభృతి,ఇందిరమ్మ ఇళ్లు వంటి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదల కష్టాలు తీరుస్తోందన్నారు. బీరం సుధాకర్‌రెడ్డి,కొత్తపల్లి సత్యనారాయణ, పాల్వంచ రాములు,శ్రీను,షేక్ లతీఫ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం..సైనికుడిలా పని చేయాలి

మణుగూరు రూరల్,జూన్ 06 (ప్రభాతవార్త):

ప్రతి కార్యకర్త సైనికుడిలాగా పని చేయాలని మణుగూరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గురజాల గోపి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని తోగ్గూడెం సమ్మక్క-సారక్క దేవాలయం సమీపంలో కాంగ్రెస్ పార్టీ కమిటీ సభ్యుల ఆత్మీయ సమావేశం మండల అధ్యక్షులు గురిజాల గోపి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకాయమని, పినపాక నియోజకవర్గంలో పార్టీ బలంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు తెలపాలన్నారు. ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఎండీ.నురుద్దీన్,పాపారావు,నర్సయ్య,మోహన్ తదితరులు పాల్గొన్నారు.



## అనారోగ్యంతో బాలిక మృతి

కరకగూడెం,(ప్రభాతవార్త):



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలంలో ఓ యువతి జ్వరం,కామెర్లతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కరకగూడెం ఎస్సి కాలనీలో ఉంటున్న మలిపెద్ది శివకీర్తన (17) గత వారం రోజులగా జ్వరంతోబాధ పడుతుంటే ఆమె తల్లిదండ్రులు భద్రాచలంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించి 3రోజుల క్రితం ఆసుపత్రి నుంచి ఇంటికి ఈ క్రమంలో మళ్లీ జ్వరం రావడంతో స్థానిక పీహెచ్‌సీకి తీసకెళ్లగా మెరుగైన వైద్యంకోసం భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరిలించారు చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు.చేతికందిన కూతురు మృతి చెందడంతో తల్లి దండ్రులు కన్నీరు మున్నీరు అవుతున్నారు.

## నెల్లిపాక రెవెన్యూ పరిధిలోని సాగుదారులకు పట్టాలు జారీచేయాలి

అశ్వాపురం,జూన్06,(ప్రభాతవార్త).

నెల్లిపాక రెవెన్యూపరిధిలో తాతల ముత్తాతలనుండి సాగు చేసుకుంటున్న భూములను సర్వేచేయించి సాగుదారుల భూములకు పట్టాలు జారీచేయాలని తెలంగాణ జనసమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల కరుణాకర్‌రెడ్డి కోరారు.మంగళవారం అశ్వాపురంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు హాజరైన భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టికి ఆయన వినతిపత్రం అందజేశారు.అందులో ప్రధానంగా ధరణి పోర్టల్ రాకముందు రైతులకు అడంగల్ పహనీలో పేరు నమోదైవున్నందున భూమి తనదేనని భరోసా వుండేదని,ధరణి పోర్టల్‌లో రెవెన్యూ అధికారులు లంచాలు తీసుకొని బైనెంబర్లు వేసి భూమివున్న రైతులను లేనివారుగా చేశారని,దీంతో ధాన్యం విక్రయించే సమయంలో రైతులు నానా తంటాలు పడుతున్నారని తెలిపారు.భూములను సర్వేచేయించి ప్రతిరైతుకు పట్టాదారు పాస్‌పుస్తకం మంజూరు చేయాలని కోరారు.

## శ్రీధర్‌బాబుకు మొరపెట్టుకున్న పంచాయతీ కార్మికులు

కాటారం, జూన్ 6, (ప్రభాతవార్త

కాటారం గ్రామ పంచాయతీ కార్మికులు మంగళవారం ఏఐసిసి కార్యదర్శి, మాజీమంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు సమస్యలపై మొరపెట్టుకున్నారు. గత కొన్ని నెలలుగా నెలసరి వేతనాలు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని విన్నవించుకున్నారు. ఈవిషయమైన స్పందించిన శ్రీధర్‌బాబు సంబంధిత అధికారులతో మాట్లాడి వారి సమస్యలను పరిష్కరించి వెంటనే వేతనాలు ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వారి వెంట ఎంపిపి పంతకాని సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాపు, కాంగ్రెస్ నాయకులు చీమల వెంకటస్వామి, చీమల రాజు, పోలాడి సాగర్ రావు తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడుగా మొగిలి

మొగుళ్లపల్లి, జూన్06, (ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడుగా రంగాపూర్ గ్రామానికి చెందిన మేడిశెట్టి మొగిలి ఏకగ్రీవంగా ఎన్నికయినట్లు జిల్లా అద్యక్షుడు అయిత ప్రకాష్‌రెడ్డి తెలిపారు. పార్టీ పటిష్టత కోసం పనిచేస్తున్న మొగిలిని గుర్తించి ఈ పదవిని అప్పగించటం జరిగిందని వెల్లడించారు. తమ నియామకంకు సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## జిల్లాలో ఘనంగా పారిశ్రామిక ప్రగతి ఉత్సవాలు

భూపాలపల్లి, జూన్06, (ప్రభాతవార్త




తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవారం పారిశ్రామిక ప్రగతి ఉత్సవం కార్యక్రమం జిల్లా కేంద్రంలోని ప్రగతి భవన్‌లో నిర్వహించారు. ఈ సమావేశంకు ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి, జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పారిశ్రామిక రంగానికి విశేష ప్రాధాన్యత ఇస్తుందని, ఇట్టి అవకాశంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు పారిశ్రామిక వేత్తలు ముందుకు వస్తే ప్రభుత్వం తరఫున సహాయ సహకారాలు అందించటం జరుగుతుందని అన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఏర్పడిన నుండి మీ సేవా కేంద్రాలు ప్రజలకు డిజిటల్ వ్యవస్థకు దగ్గర చేయటానికి కృషి జరుగుతుందని, ఇదే స్ఫూర్తితో ప్రజలకు ధరణి, మీ సేవలో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ జి శ్రీనివాస్, మున్సిపల్ చైర్ పర్సన్ వెంకటరాణి, జడ్పీ వైస్ చైర్ పర్సన్ కళ్లెపు శోభరఘుపతిరావు, అసిస్టెంట్ కలెక్టర్ ఉమాశంకర్‌ప్రసాద్, ఈడిఎం శ్రీకాంత్, ఎల్‌డిఎం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## చెరువు మట్టితో అధిక దిగుబడి

మల్హర్ రావు, జూన్06, (ప్రభాతవార్త

చెరువులోని సారవంతమైన మట్టితో పంట అధిక దిగుబడికి ఎరువుగా ఉపయోగపడుతుందని ఎంపిడిఓ నర్సింహామూర్తి అన్నారు. మండల కేంద్రమైన తాడిచర్లలోని ఊరు చెరువులో ఎన్ఆర్ఈజీఎస్‌లో భాగంగా కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను, ఫిష్ బ్రీడింగ్ పనులను మంగళవారం పరిశీలించారు. ఫామ్ పౌండ్‌లో నీరు నిలువగా ఉండటం వలన భూగర్భ జలాలు పెరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఒ గిరిహరీష్, ఫీల్డ్ అసిస్టెంట్ మెడగాని రాజయ్య, మేట్స్ కిష్టయ్య, రమేష్ పాల్గొన్నారు.

## దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజాధనం దుర్వినియోగం

రాయపర్తి, జూన్ 6, (ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు గబ్బెట బాబు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఉత్సవాలు చేసే అర్హత రాష్ట్రంలోని బిఆర్ఎస్ పార్టీకి లేదన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు కావస్తున్న ఏ వర్గానికి బాగు చేయలేదని అన్నారు. ధరణి పేరుతో దళిత గిరిజనుల భూములను లాక్కున్నారని అన్నారు. రైతులు ఆరుకాలం కష్టం చేసి వర్షానికి తడిచి ఎండకు ఎండి ధాన్యాన్ని పండిస్తే కొనుగోలు విషయంలో జాప్యం చేయడం జరుగుతుందని రైతులకు గిట్టుబాటు ధర లేక రైతుల కళ్లల్లో నీరు కారుతున్న ప్రభుత్వం రైతు ఉత్సవాలను జరుపుకోవడం శోచనీయమన్నారు. దరణిపేరుతో దళిత గిరిజనుల భూములను లాక్కొని రాష్ట్రంలో ఎస్సీ కార్పొరేషన్ బీసీ కార్పొరేషన్ ట్రైబల్ మైనార్టీ కార్పొరేషన్లను పూర్తిగా విస్మరించాయని అన్నారు. పేదోడికి ఒక ఇల్లు రేషన్ కార్డు ఇవ్వలేదని నిరుద్యోగ భృతి ఇవ్వలేదని అన్నారు. ఈ సమావేశంలో గుగులోతు యాకుబ్, దేదావత్ రాము, చెదుపాక నగేష్, బానోతు లక్పతి, జగన్‌లు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రంలో ఎక్కడి ధాన్యం అక్కడే

## -కల్లాల వద్దకు ఎర్రజెండా

మహబూబాబాద్ రూరల్, ప్రభాతవార్త

రైతు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను ప్రభుత్వం గ్రామాలల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలల్లో విక్రయాలు జరుపుకోవాలని ధాన్యాన్ని తీసుకెళ్తె సుమారు నెలరోజులైనా కొనుగోలు కేంద్రాల్లో ఎక్కడి ధాన్యం అక్కడే కొన్నగోలుచేయకుండా నిల్వ ఉండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ సందర్భంగా మంగళవారం సిపిఐ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని మల్యాల గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద వినూత్న రీతిలో



సీపీఐ నేతలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారధి మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సుమారు నెలరోజులు దాటుతున్నప్పటికీ ఇప్పటివరకు ధాన్యాన్ని తరలించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని దీంతో రైతులు నష్టపోతున్నారన్నారు. లారీలు కొరత పేరుతో రైతులను అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారని ధాన్యాన్ని లారీలల్లో తరలించే క్రమంలో చార్జీల పేరుతో వసూలు చేస్తున్నారని ఆరోపించారు. తక్షణమే ధాన్యాన్ని తరలించి రైతులను ఆదుకోవాలని అధికారులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి.అజయ్, మండల కార్యదర్శి తండసందీప్, నాయకులు పెరుగు కుమార్, చింతకుంట్ల వెంకన్న, మేక వీరన్న, బానోత్ లింగ్యానాయక్, మాలోతు రవీందర్, మంద శంకర్, శ్యాంప్రసాద్, వంకాయలపాటి చిరంజీవి, రమేష్, పెద్దలింగ తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్-I పరీక్షలకు పటిష్టమైన ఏర్పాట్లు

మహబూబాబాద్, జూన్6, ప్రభాతవార్త

గ్రూప్-1 పరీక్షలకు పటిష్టమైన ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడిఓసిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్పి శరత్‌చంద్రపవార్‌తో కలసి గ్రూప్‌వన్ పరీక్ష ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ నెల 11వ తేదీన గ్రూప్-1 పరీక్షకు 4046మంది పరీక్షలు రాస్తున్నారని అందుకు జిల్లాలో 13కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల నిర్వహణ పూర్తి బాధ్యత చీఫ్



సూపరింటెండెంట్‌లదేనని తెలియజేశారు. పరీక్షా కేంద్రానికి ముందు చీఫ్ సూపరింటెండెంట్ రూములో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఉదయం 10.30గంటల నుండి మధ్యాహ్నం 1.30గంటల వరకు నిర్వహించే పరీక్షకు 15నిమిషాల ముందుగానే చేరుకోవాలన్నారు. పరీక్ష నిర్వహణ సమయంలో జిరాక్స్ సెంటర్‌లు మూసివేయించాలని పరీక్ష కేంద్రాల వద్ద 144సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. పరీక్ష కేంద్రాలకు ఇతరులకు ప్రవేశం లేదన్నారు. పరీక్షలు వ్రాసేవారు బూట్లు వేసుకొని రాకూడదని, సెల్‌ఫోన్ అనుమతి లేదన్నారు. అధికారులు పరీక్షలు వ్రాసే విద్యార్థులకు త్రాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా, వైద్యశిబిరాల ఏర్పాటు, మరుగుదొడ్ల సౌకర్యం వంటివి కల్పించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్, ఎఎస్పి చెన్నయ్య, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రజాగర్జన సభను జయప్రదం చేయాలి

కురవి, జూన్6, ప్రభాతవార్త

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ, ప్రజా సమస్యల పరిష్కారానికై ఈ నెల 11న తలపెట్టిన కొత్తగూడెం ప్రజాగర్జన సభను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో గోడపత్రికలను ఆవిష్కరించారు. కేంద్రప్రభుత్వం విభజన హామీలైన బయ్యారంలో ఉక్కుపరిశ్రమ ఏర్పాటు చేయకుండా, సంవత్సరానికి రెండుకోట్ల ఉద్యోగాల హామిని నెరవేర్చకుండా నల్లధనాన్ని వెనక్కి తీసుకరాకుండా ప్రజలను మోసం చేశారని ధ్వజమెత్తారు. రాష్ట్రప్రభుత్వం రుణమాఫి చేయకుండా, డబుల్‌బెడ్‌రూం ఇవ్వకుండా, దళితులకు మూడెకరాల భూమి ఇవ్వకుండా, పోడురైతుల సమస్య పరిష్కరించకుండా ప్రజలను మాయమాటలతో మభ్యపెట్టే పాలకవర్గాలకు బుద్ధిచెప్పడానికి, ప్రజలను చైతన్యవంతుల్ని చేయడానికై తలపెట్టిన



ప్రజాగర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు పొగుల శ్రీనివాస్‌గౌడ్, మండల కార్యదర్శి కరణం రాజన్న, బుర్ర సమ్మయ్య, తురక రమేష్, బుడమ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# అనుమతుల్లేని విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

మహబూబాబాద్ నెహ్రూసెంటర్, జూన్6, ప్రభాతవార్త



ప్రభుత్వ నిబంధనల ప్రకారం అనుమతుల్లేని విద్యాసంస్థలపై చర్యలు చేపట్టి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా విద్యాశాఖ అధికారి సూపరింటెండెంట్ ప్రణీత్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఇంకా విద్యాసంవత్సరం ప్రారంభం కాకముందే ముందస్తు అడ్మిషన్‌లు నిర్వహిస్తున్న కాలేజిలు, స్కూల్స్‌పై విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే విద్యార్థుల నుండి ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలను గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పాఠశాలలు నడుపకుండా వారి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బాదావత్ రాంబాబు, రెడ్డి, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# రుణాలకు దరఖాస్తుల ఆహ్వానం

మహబూబాబాద్, జూన్6, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలోని వెనుకబడిన తరగతుల కులవృత్తిదారులకు సహకార సమాఖ్య హైదరాబాద్ ద్వారా రూ.లక్ష రుణాల కొరకు ఆన్‌లైన్ ద్వారా టిఎస్‌ఓబిఎంఎంఎస్‌బిసి.సిజిజి.జిఓవి.ఇన్ వెబ్‌సైట్‌లో ధరఖాస్తు చేసుకోవాలని జిల్లా అభివృద్ధి అధికారి మంగళవారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. గ్రామీణ ప్రాంతం వారికి రూ.1.50లక్షలు, పట్టణ ప్రాంతం వారికి రూ.2లక్షల వరకు ఆదాయం కలవారు అర్హులన్నారు. ధరఖాస్తు చేసుకునేవారు ఆధార్‌కార్డు, ఆహార భద్రతకార్డు, కుల ధృవీకరణ పత్రం, ఆదాయ ధృవీకరణ పత్రం, బ్యాంక్ ఖాతా వివరాలు, ఫోటోలు అవసరం. ధరఖాస్తు చేసుకోవడానికి 20.06.2023 చివరి తేది అని తెలిపారు.

# మహిళా రెజ్లర్లకు న్యాయం చేయండి

గార్ల, జూన్6 ప్రభాతవార్త:

ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన బిజెపి ఎంపి బ్రిజ్‌భూషణ్ శరణ్‌సింగ్ చేతిలో లైంగిక వేధింపులకు గురైన మహిళా రెజ్లర్లకు న్యాయం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. న్యాయం చేయాలని కోరుతు మంగళవారం మండల కమిటి ఆధ్వర్యంలో స్థానిక నెహ్రూసెంటర్‌లో రాస్తారోకో నిర్వహించారు. దేశం తరుపున క్రీడలలో ఆడుతున్న రెజ్లర్లకు ప్రోత్సహించి సహకరించాల్సిన బాధ్యత కలిగిన ఎంపి లైంగిక వేధింపులకు పాల్పడటం హేయమైన చర్య అన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళలపై దాడులు, లైంగిక వేధింపులు పెరిగిపోతున్నాయని ఆరోపించారు. మహిళ రక్షణ చట్టాలను పటిష్టంగా అమలు చేయడంలో ప్రభుత్వాలు ఘోరంగా విఫలమవుతున్నాయని విమర్శించారు. మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన ఎంపిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు అంబటి వీరస్వామి, బండ్ల అప్పిరెడ్డి, మౌలానా మేస్త్రీ, రేకంశ్రీను, జడశ్రీనివాస్, పంచాయితీ సిబ్బంది నరేష్, రాజు, కోటయ్య, భిక్షం, అంజయ్య, శ్యాం, ఎల్లయ్య, తదితరులున్నారు.

# పార్టీ సాహిత్య పుస్తకాలు అందజేత

గార్ల, జూన్6 ప్రభాతవార్త:

మండల కేంద్రానికి చెందిన బిఎస్ఎన్ఎల్ విశ్రాంత ఉద్యోగి ప్రముఖులు గోదా నరేందర్ జైన్ స్వంతంగా కమ్యూనిస్టు పార్టీ సాహిత్య పుస్తకాలను మంగళవారం మండల కేంద్రంలో సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్‌కు అందించారు. నిరంతరం అధ్యయనం చేయడం పోరాటాలు సాగించడమే కమ్యూనిస్టుల కర్తవ్యం అని ఈసందర్భంగా ఆయన కొనియాడారు. కారల్‌మార్క్స్ జీవితచరిత్ర, మంచి కమ్యూనిస్టుగా ఎలా ఎదగి ఉండాలని, కమ్యూనిస్టు పార్టీ నిర్మాణం తదితర పుస్తకాలను యూటిఎఫ్ మాజీ నాయకులు గట్టు అనంత రాములు అందజేశారు. పెద్దలు మోడెం కొమరయ్య, తదితరులు ఆకార్యక్రమంలో వారి వెంట ఉన్నారు.




# సబ్సిడీపై విత్తనాలు పంపిణీ



టేకులపల్లి, ప్రభాతవార్త:

రైతులకు ప్రభుత్వం పంపిణీ చేస్తున్న సబ్సిడీ విత్తనాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని బేతంపూడి సొసైటి చైర్మన్ లక్కినేని సురేందర్‌రావు సూచించారు. మంగళవారం సబ్సిడీ విత్తనాలను రైతులకు పంపిణీ చేసి మాట్లాడారు. బేతంపూడి సహకార సంఘంలో జీలుగులు, పిల్లిపెసర, మొక్కజొన్న, పెసలు, మినుములు, వరి, విత్తనాలు సబ్సిడీ ధరలలో అందుబాటులో ఉన్నాయని కావాల్సిన రైతులు మండల వ్యవసాయశాఖ ద్వారా టోకెన్ తీసుకొని రావాలని తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తిగత పరిశుభ్రత ఎంతో ముఖ్యం



టేకులపల్లి, ప్రభాతవార్త:

మండలంలోని లచ్చతండా, శంభూనిగూడెం గ్రామాలలో సులానగర్ వైద్యాధికారి డాక్టర్ దినేష్ ఆధ్వర్యంలో వైద్యశిబిరాలు మంగళవారం నిర్వహించారు. ఈ వైద్యశిబిరంలో 81మంది పరీక్షలు నిర్వహించి రక్తపోటు, షుగర్,తదితర వ్యాధులకు మందులను పంపిణీ చేశారు. ఆనంతరం వర్షాకాలంలో వచ్చే వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రతలపై , దోమలు పుట్టకుండా కుట్టకుండా అనుసరించాల్సిన పద్ధతులపై శుక్రవారం డ్రైడే పాటించాల్సిన అవశ్యకతలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వజ్జా పార్వతి, పల్లె దవాఖా, వైద్యురాలు, ఇంద్రజ, సూపర్‌వైజర్ పోరండ్ల శ్రీనివాస్, వీసం శకుంతల, ఏఎన్ఎంలు పరంగిణీ, లక్ష్మీబాయి, ధనసరి రాంబాయి, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి : డాక్టర్ మనీష్‌రెడ్డి



గుండాల, జూన్ 6 ప్రభాతవార్త :

ప్రతీ ఒక్కరూ ఆరోగ్యంపట్ల అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ మనీష్‌రెడ్డి అన్నారు. ముత్తాపురం గ్రామపంచాయితీ పరిధిలోని నడింగూడెం గ్రామంలో మంగళవారం వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేసారు. సుమారు 50 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసారు. జ్వరంతో బాధపడుతున్న వారి రక్తనమూనాలను సేకరించి పరీక్షలు నిర్వహించగా మలేరియా లేదని నిర్ధారణ అయింది. ప్రస్తుతం ఎండలు తీవ్రరూపం దాల్చాయని ప్రతీ ఒక్కరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని సాధ్యమైనంత వరకు ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రయాణాలు కొనసాగించాలని ఎండవేళల్లో బయటకు వెళ్ళకూడదని సూచించారు. ప్రభుత్వం పంపిణీ చేసిన దోమతెరలు విధిగా వాడాలని ఇంటి పరిసరాలను పరిశుభ్రం గా ఉంచుకోవాలని అన్నారు. ఏదైనా అనారోగ్యానికి గురైతే నిర్లక్ష్యం చేయకుండా స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు రావాలని నిర్లక్ష్యం వహించకూడదని అన్నారు. ఈ వైద్యశిబిరంలో సిహెచ్‌వో శ్రీహరి, మలేరియా టెక్నికల్ సూపర్‌వైజర్ పెండెకట్ల సత్యం, ఏఎన్ఎం అనసూర్య, హెల్త్ అస్టెంట్ రాఘవులు, ఆశాకార్యకర్త పాల్గొన్నారు.

# సబ్బండ వర్గాల అభివృద్ధే లక్ష్యంగా విప్లవాత్మక సంస్కరణలు

*కోదాడ రూరల్, జూన్ 6 ప్రభాతవార్త*

ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరికలు జరుగుతున్నాయని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. మంగళవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ సమక్షంలో మోతె మండల కాంగ్రెస్ నాయకులు అంకిరెడ్డి శ్రీనివాస్‌తో పాటు గోగుల వెంకన్న బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే వారికి గులాబి కండువాలు కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 22 ఏళ్ల రాజకీయ ప్రస్థానం ఉన్న బిఆర్ఎస్ పార్టీ తిరుగులేని రాజకీయ శక్తిగా మారడంతో పాటు దేశ రాజకీయాలను ప్రభావితం చేస్తుందన్నారు. జాతీయ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిందన్నారు. 2001, ఏప్రిల్ 27న టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించిందన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ మరో ప్రస్థానానికి నాంది పలికారన్నారు. తొమ్మిదేళ్ల పరిపాలనలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో ముందంజలో ఉందన్నారు. సబ్బండ వర్గాల అభివృద్ధే లక్ష్యంగా ముఖ్య మంత్రి కెసిఆర్ విప్లవాత్మక సంస్కరణలకు శ్రీకారం




చుడుతు న్నారన్నారు. బంగారు తెలంగాణ సాధన క్రమంలో ఎదురవుతున్న అనేక సవాళ్లను అధిగమించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు సీఎం కెసిఆర్ అవిరామ కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తుమ్మలపల్లి భాస్కర్‌రావు, వీరశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ లబ్ది కోసమే ఉత్తమ్ చిల్లర రాజకీయాలు

*కోదాడ రూరల్, జూన్ 6 ప్రభాతవార్త*



రాజకీయ లబ్ది కోసమే ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చిల్లర రాజకీయాలు చేస్తున్నాడని ఎంపిపి చింత కవిత రాధారెడ్డి ధ్వజమెతా ్తరు. మంగళవారం మండల పరిధిలోని గుడిబండలో ఆమె నివాసంలో ఏరా ్పటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ దళిత బంధు పథకంలో అవినీతి జరిగిందని ఎంపి ఉత్తమ్ చేసిన ఆరోపణలను ఆమె ఖండించారు. దళిత బంధు భాదితులకు డబ్బులు ఇచ్చి మీడియా సమావేశం ఏర్పాటు చేశారని మండిపడ్డారు. మీడియా ముందు వారు చెప్పినవన్నీ అవాస్తవాలు అన్నారు. గతంలో ఇసుక, మద్యం మాఫియా, కోదాడలో క్లబ్‌లు నడిపింది ఎంపి ఉత్తమ్ కాదా ఆని ఆమె ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు గతంలో చేసిన అవినీతి అంతా ఇంతా కాదని దుయ్యబట్టారు. దళితబంధులో అవినీతి జరిగిందని ఆరోపిస్తున్న వ్యక్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరూపిస్తే ముక్కు నేలకు రాసుకుంటా అని సవాలు విసిరారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు ఎదుర్కోలేక చిల్లర రాజకీయాలు చేస్తున్నారన్నారు. వీరికి మద్దతుగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చరిత్ర హీనుడిలా వ్యవహరిస్తున్నాడని ఎద్దేవా చేశారు. సొ ంత భార్యకు టిక్కెట్ ఇప్పించలేని ఉత్తమ్ నియోజకవర్గం గురించి మాట్లాడడం సిగ్గుచేటన్నారు. ఇటువంటి చిల్లర రాజకీయాలు మానుకోకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి

# ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా మహాసభను జయప్రదం చేయాలి

*కోదాడ టౌన్, జూన్ 6 ప్రభాతవార్త*

ఎస్సీ వర్గీకరణ సాధనకై ఈ నెల 11న వలిగొండలో నిర్వహించే ఉమ్మడి నల్లగొండ జిల్లా మహాసభను జయప్రదం చేయాలని మహాజన సోషలిస్టు పార్టీ ఉమ్మడి జిల్లా ఇంచార్జి కందుకూరి సోమన్న మాదిగ, సూర్యాపేట జిల్లా ఇంచార్జి యాతాకుల రాజన్న మాదిగలు పేర్కొన్నారు. మంగళవారం హుజూర్‌నగర్ రోడ్డులో గల అంబేద్కర్ విగ్రహం ముందు మహాసభ కర పత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఈ నెల 11న వలిగొండ మండల కేంద్రంలోని శివసాయి ఫంక్షన్ హాల్‌లో ఉమ్మడి జిల్లా మహాసభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా హాజరవుతున్నందున ఉమ్మడి జిల్లా నలుమూలల నుండి అధిక సంఖ్యలో సంఘ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల



భాద్యులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇంచార్జి ఏపూరి రాజు మాదిగ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో యలమర్తి రాము, కొత్తపల్లి అంజయ్య, లంజపల్లి శ్రీను, బొడ్డు కుటుంబరావు, పంది వెంకటి, జినక కుమార్, బత్తిని శ్రీనివాస్, సూరి, బెల్లంకొండ పిచ్చయ్య, ఒంగూరి శ్రీరాములు, పోలంపల్లి వెంకటేష్, రెమిడాల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య

*అనంతగిరి, జూన్ 6 ప్రభాతవార్త*




ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం మెరుగైన సౌకరా ్యలు కల్పించిందని విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ప్రధానోపాధ్యాయుడు నందిపాటి సుధాకర్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని గోండ్రియాల గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా ఆంగ్ల విద్యతో పాటు దుస్తులు, పుస్తకాలు, పౌష్టికాహారంతో పాటు నోట్ పుస్తకాలు కూడా ప్రభుత్వం సరఫరా చేస్తుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు పంపించకుండా ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హమీద్, విద్యార్థులు పాల్గొన్నారు.

# బడి ఈడు పిల్లల గుర్తింపు

*నడిగూడెం, జూన్ 6 ప్రభాతవార్త*

బడి బాట కార్యక్రమంలో భాగంగా మండలంలోని చెన్నకేశవాపురం గ్రామంలో మంగళవారం ఉపాధ్యాయులు, ఎస్ఎంసి సభ్యులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. బడి ఈడు పిల్లలను గుర్తించారు. కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేరి ్పంచాలని తల్లిదండ్రులకు సూచించారు. నినాదాలు చేస్తూ గ్రామ వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టినందున సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సురేష్, శ్రీలత, ఎస్ఎంసి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.







## నేడు సాగునీటి దినోత్సవాన్ని జయప్రదం చేయండి

*దమ్మపేట ఏజెన్సీ, జూన్ 6, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సాగునీటి దినోత్సవం కార్యక్రమాన్ని బుధవారం (నేడు) మండల కేంద్రమైన దమ్మపేట వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు బీఆర్ఎస్ మండల కమిటీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ముఖ్య అతిధులుగా హాజరవనున్నారు. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, రైతు బంధు సమితి సభ్యులు,గ్రామ శాఖ అనుబంధ సంఘాల సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బీఆర్ఎస్ కమిటీ పేర్కొంది.

## కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం:నాగమణి



*అన్నపురెడ్డిపల్లి, జూన్ 06 , ప్రభాతవార్త*

కాంగ్రేస్‌తోనే అభివృద్ధి సాద్యమవుతుందని టిపిసిసి మెంబర్, ములకలపల్లి జడ్‌పిటిసి సున్నం నాగమణి అన్నారు. హధ్ సే హధ్ జోడో అభియాన్ యాత్రలో భాగంగా మండల కాంగ్రేస్ అధ్యక్షులు వనమా గాంధీతో కలిసి మండల పరిధిలోని తొట్టిపంపు, ఒడ్డుగూడెం గ్రామాలలోని ఉపాధిహామీ కూలీలకు కాంగ్రేస్ అధికారంలోకి రాగానే అమలు చేసే పధకాలు, యూత్ డిక్టరేషన్ ను వివరించారు. ఈ సందర్భంగా రాహుల్‌గాంధీ సందేశ కరపత్రాలను పంపిణీ చేశారు. వీరి వెంట ఇనపనూరి జమలయ్య, తానం నాగేంద్రబాబు, పెద్దిరాజు, వసంతరావు తదితరులుఉన్నారు.

## హక్కు పత్రాల ఎంపికలో అవకతవకలపై ఫిర్యాదు



*అన్నపురెడ్డిపల్లి, జూన్ 06 , ప్రభాతవార్త*

మండల పరిధిలోని మర్రిగూడెం పంచాయతీలో పోడుభూముల ఎంపిక లో అవకతవకలుజరిగాయని మంగళవారం రామచంద్రాపురం పోడు రైతులు ఆర్ఓయఫ్ఆర్ మండల కమిటీ సభ్యులు తహశీల్దార్ భద్రాళికి, యంపిడిఓ అన్నపూర్ణ లకు పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ మర్రిగూడెం పంచాయతీలోగల పోడు భూములను ములకలపల్లి మండలం, రామ చంద్రాపురం గ్రామస్తులమైన తాము సాగు చేసుకుంటున్నామని,సాగులో ఉన్న భూములకు తెలంగాణా ప్రభుత్వం పోడు పట్టాలు ఇస్తుందని సర్వే చేశారని, ఆ సర్వేలో అవకతవకలుజరిగాయని, ఆర్ఓయఫ్ఆర్ నిబందనలకు విరుద్ధంగా అనర్హులను ఎంపిక చేశారని, మండల అధికారులు రీసర్వేచేసి అనర్హులు, వారికి సహకరించిన అధికారులపై చర్యలు తీసుకుని అర్హులైన పోడు రైతులకు పోడు పట్టాలుఇవ్వాలని పిర్యాదులో పేర్కొన్నామన్నారు. మండల కమిటీ అధికారులు ఈ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికితీసుకువెళ్ళి సమస్యను పరిష్కరిస్తామన్నారు. పిర్యాదు చేసిన వారిలో నాగమణి, నాగేశ్వరరావు, తిరుపతమ్మ,సుధాకరరావు, స్వప్న, రాణి, చుక్కమ్మ తదితరులు ఉన్నారు.

## మాదినేని సునీతప్రసాద్ దంపతులకు సన్మానం



వైరా, జూన్06,(ప్రభాతవార్త):
వైరా లయన్స్‌క్లబ్ సభ్యులు, 5వ వార్డు కౌన్సిలర్ జిల్లా మహిళా కోఆర్డినేటర్ అయిన మాదినేని సునీత ప్రసాద్ దంపతులు పెళ్లిరోజు సందర్భంగా వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ కార్యాలయం వద్ద ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి లయన్ విడిజి గవర్నర్2 ఎలక్ట్ నంబూరు మధుసూదనరావు మాట్లాడుతూ పెళ్లిరోజు సందర్భంగా మాదినేని సునీత, దుర్గాప్రసాద్ దంపతులు మజ్జిగ పంపిణీ కార్యక్రమానిన్నచేపట్టడం అభినందనీయమని, ఎండలు తీవ్రంగా ఉన్న సమయంలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పలువురు చేయూతతో ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం కొనసాగుతుందని అన్నారు. ఎండ తీవ్రత నేపద్యంలో ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని నంబూరు మధు, విజయరాణి దంపతులు తెలిపారు. అనంతరం మాదినేని సునీత దంపతులను సన్మానించి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు, మున్సిపాలిటీ చైర్మన్ సూతకాని జైపాల్, మిట్టపల్లి నాగి, రంగా సత్యనారాయణ, పుప్పాల అనంతరామయ్య, నల్లమోతు లక్ష్మీనారాయణ, సాదం సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటా మొక్కలు నాటే కార్యక్రమం

వైరా , జూన్06,(ప్రభాతవార్త):



లయన్స్‌క్లబ్ ఆఫ్ వైరా వారి ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రజలు ఇంటింటా మొక్కలు నాటుదాం, ఊరంతా పచ్చదనం నింపుదాం అనే నినాదం చేశారు. ప్రజలందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని విడిజి2ఈ నంబూరు మధు పిలుపునిచ్చారు. క్లబ్ అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలు మెడికేటెడ్ మొక్కలను నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో రీజియన్ సెక్రటరీ పెనుగొండ ఉపేందర్‌రావు, ప్రసాద్, పాషా, రాము, కన్నారావు తదితరులు పాల్గొన్నారు.

## పలువురికి మదన్‌లాల్ అనుచరుల ఆర్థిక చేయూత



వైరా , జూన్06,(ప్రభాతవార్త):
కొణిజర్ల మండలం రాజ్యాతండాలో ఇటీవల కురిసిన అకాల వర్షం ఈదురు గాలులకు పాల్తియ చంటి నివాస గృహం పూర్తిగా నేలమట్టం అయింది. పరిస్థితి తెలుసుకున్న రాజ్యాతండా మాజీ ఉప సర్పంచ్ బానోతు నాగేశ్వరరావు విషయాన్ని మదన్‌లాల్ అనుచరుల దృష్టికి తీసుకుపోవడంతో చంటి కుటుంబానికి రూ.10వేలు అందజేశారు. అనంతరం గ్రామంలో ఇటీవల మరణించిన గుగులోతు భద్రు ఇంటికెళ్లి భద్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అరినపంచి రూ.5వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బానోతు నాగేశ్వరరావు, పాముల వెంకటేశ్వర్లు, కిలారి కిరణ్, చల్లా నర్సింహారావు, బానోతు వెంకన్న, జి.నాగేశ్వరరావు, పాల్తియ మల్సూర్, జి.లక్ష్మణ్, బి.లాలమ్మ, ఎసన.సిరియలి, బి.సైదులు, పూర్ణచంద్రరావు, పొట్లపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## దాసాంజనేయ ఆలయం వద్ద పూజలు



వైరా , జూన్06,(ప్రభాతవార్త):
వైరా మున్సిపాల్ 5వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత దంపతులకు వివాహ వార్షికోత్సవం పురస్కరించుకొని ఉదయం 7గంటలకు దాసాంజనేయ స్వామి ఆలయం నందు పంచామృతాలతో అభిషేకాలు, అష్టోత్తర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పూజారి ఆదిత్య దంపతులను ఆశీర్వదిస్తూ కుటుంబానికి దాసాంజనేయస్వామి కరుణకటాక్షాలు ఉండాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు చావా శ్రీనివాసరావు, వరసిద్ధి వినాయక మందిర కమిటీ సభ్యులు రంగా వాసవి, గుంటి రవి, పద్మ, బండారుపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి



మరిపెడ, జూన్6, (ప్రభాతవార్త
భవన నిర్మాణ రంగంలో పనిచేస్తూ లేబర్‌కార్డు కలిగి ఉన్న ప్రతి కార్మికుడికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు సిఎస్ హెల్త్‌కేర్ జిల్లా ఇంచార్జ్ శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం మున్సిపాలిటి కేంద్రంలోని స్థానిక సీతారాంపురం హైస్కూల్ ఆవరణలో సిఐటియు జిల్లా నాయకులు దుండి వీరన్న అధ్యక్షతన హెల్త్‌క్యాంపును నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న ప్రతి కార్మికుడు తప్పనిసరిగా లేబర్‌కార్డు తీసుకోవాలని తీసుకున్న వారికి ప్రభుత్వం అందిస్తున్న ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వచ్చేయేడాదికార్డులో ఉన్న కుటుంబ సభ్యులందరు ఆరోగ్య పరీక్ష సేవలుఉచితంగా పొందవచ్చన్నారు. పరీక్ష నిర్వహించిన అనంతరం అత్యవసరం అయితే ఇతర ఆసుపత్రులకు రిఫర్ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు కొండ ఉప్పలయ్య, కోఆర్డినేటర్ ప్రేమ్‌కుమార్, క్యాంపు కోఆర్డినేటర్ ఉపేందర్, భవన నిర్మాణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న బిజెపి



మరిపెడ, జూన్6, (ప్రభాతవార్త
జిల్లాలో నిరుపేదలు వేసుకున్న గుడిసెలకు జివో నెంబర్ 58కింద పట్టాలు ఇవ్వాలని సిపిఐఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం నందిపాటి వెంకన్న అధ్యక్షతన జరిగిన మండలస్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. తెలంగాణరాష్ట్రంలో 70ఎకరాలలో లక్షల మంది పేదలు గుడిసెలు వేసుకున్నారని దీనిలో భాగంగా మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ వెనుకబాగంలో మూడు దఫాలుగా గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్నారని వారందరికి ప్రభుత్వ జీవో కింద పట్టాలు ఇవ్వాలన్నారు. 465సర్వే నెంబర్‌లలో వందల ఎకరాల ప్రభుత్వ మిగులుభూమి ఉందని సిపియం ఆధ్వర్యంలో భూపోరాటాలు కొనసాగిస్తామని తెలిపారు. అకాల వర్షాలతో పంటనష్టపోయిన రైతాంగానికి ఎకరానికి రూ.10వేల చొప్పున నష్టపరిహారం అందజేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూని చేస్తుందని, రానున్న కాలంలో బిజెపి ప్రభుత్వాన్ని గద్దెదించాలని పిలుపునిచ్చారు.




## రెజ్లింగ్ మహిళలపై వేదింపులకు పాల్పడ్డ బిజెపి ఎంపిని శిక్షించాలి



కారేపల్లి, (ప్రభాతవార్త), జూన్ 6
రెజ్లింగ్ మహిళలపై వేదింపులకు పాల్పడ్డ యుపికి చెందిన బిజెపి ఎంపి రిజిభూషణ్‌ను కఠినంగా శిక్షించాలని సింగరేణి మండల ఎన్‌డి కార్యదర్శి వై ప్రకాష్ అన్నారు. కారేపల్లిలో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశరాజధాని ఢిల్లీలో రెజ్లింగ్ మహిళలకు మద్దతుగా అన్ని ప్రజాసంఘాలు నిరసన కార్యక్రమం చేస్తున్నా కేంద్రం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విచారకరమన్నారు. ఈ విషయమై ప్రభుత్వం సంబంధిత ఎంపిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఇతరులకు ఒక న్యాయం, పార్టీ ఎంపిలకు ఒక న్యాయమా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కోయల శ్రీనివాస్, కంచెర్ల శ్రీనివాసరెడ్డి, వై జానకి, బి వీరు, డి రామ్మూర్తి, నరేష్, సురేష్, గద్దం వెంకన్న, ఎర్రయ్య, శివయ్య, కావేటి నాగేశ్వరరావు, అలెం గురవయ్య, చంద్రయ్య, బైరుమళ్ల లక్ష్మయ్య, సుగుణ, మంగమ్మ, కోటమ్మ తదితరులు పాల్గొన్నారు.



## విభజన హామీల అమలుకు ప్రజాపోరాటాలు

కారేపల్లి, (ప్రభాతవార్త), జూన్ 6
అమరవీరుల త్యాగాలతో సాధించుకున్న తెలంగాణ అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందా అన్న చందంగా విభజన హామీల అమలుకై సిపిఐ పార్టీ ప్రజా పోరాటాలు కొనసాగిస్తుందని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ అన్నారు సింగరేణి మండలం విశ్వనాధపల్లిలో మంగళవారం సిపిఐ ముఖ్యకార్యకర్తల సమావేశం బోళ్ల రామస్వామి అధ్యక్షతన నిర్వహించారు ఈ సమావేశంలో పాల్గొన్న ప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర విబజన సందర్భంగా చట్టంలో ఉన్న విభజన హామీలు ఒక్కటి కూడా అమలుకు నోచుకోలేదన్నారు బయ్యారంలో ఉక్కుఫ్యాక్టరీ నిర్మాణం,కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీతో పాటు మూత పడిన పరిశ్రమల పునరుద్ధరణ అమలు కాలేదని ఆవేదన వ్యక్తం చేసారు జూన్ 11న కొత్తగూడెంలో జరిగే ప్రజాగర్జన బహిరంగసబను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో యర్రబాబు, ఏపూరి లతాదేవి, వెంకటయ్య, మంగు, అంజి(బు), అమీర్,ధనలక్ష్మీ, బాగం సత్యనారాయణ, పాల్గొన్నారు.

## కొనసాగుతున్న బొడ్రాయి ఉత్సవం



కురవి, జూన్6, (ప్రభాతవార్త
మండలకేంద్రంలోని బొడ్రాయి పునఃప్రతిష్టాపన మంగళవారం యాగశాలల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బొడ్రాయి, ముత్యాలమ్మ, పోతురాజు విగ్రహాలకు రాగి పాత్రలతో కార్య నిర్వహకులు బుక్క స్వాతివీరన్న దంపతులతోపాటు సర్పంచ్ నూతక్కి పద్మానర్సింహారావు, ఎంపిటిసి చిన్నం భాస్కర్, ఆలయ మాజీ చైర్మన్ సోమిశెట్టి శ్రీనివాస్‌లు

# కోండ్రుపాడు పాలకేంద్రాన్ని సందర్శించిన కృష్ణ మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని







**పెనుబల్లి, జూన్ 06, ప్రభాతవార్త**

తిరువూరు చిల్లింగ్ సెంటర్ పరిధిలోగల కోండ్రుపాడు పాలకేంద్రాన్ని కృష్ణ మిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో రైతులకు పాడి పరిశ్రమ ఎంతో లాభదాయకంగా, ఆదాయ మార్గంగా ఉంటుందని, దేశంలో రానున్న రోజుల్లో కూడా యువత ఎక్కువ మంది పాడి పరిశ్రమ వైపు మొగ్గు చూపుతున్నారని పేర్కొన్నారు. కృష్ణ మిల్క్ యూనియన్ కూడా రైతుల ఆలోచనలకనుగుణంగా గిట్టుబాటు ధర కల్పిస్తూ వారు పాల పది శాతం 80 రూపాయలు చెల్లించడం ఒక కృష్ణ మిల్క్ యూనియన్‌కు మాత్రమే సాధ్యం అన్నారు. పాడి పశువులను రైతులు ఏ విధంగా మేపుకోవాలో, వాటికి సకాలంలో దాణా, క్యాల్షియం ఏ విధంగా పెట్టాలో తెలియజేశారు. గేదెలకు నట్టల టాబ్లెట్ల వలన కలుగు లాభాలను వివరించారు. గేదెలు ఎదకు వచ్చినప్పుడు కృష్ణ మిల్క్ యూనియన్ డాక్టర్లు నిరంతరం అందుబాటులో ఉండి వైద్యం చేస్తారని తెలిపారు. రైతులకు ఉచితంగా కళ్యాణమస్తు, క్షీరబంధు, రైతు కుటుంబంలో చదువుకునే పిల్లలకే ప్రతిభ లాంటి పథకాలను అందజేయటం జరుగుతుందన్నారు. రైతుల పాలకి గిట్టుబాటు ధర కల్పిస్తూ, వినియోగదారుల్ని ఖచ్చితమైన, నాణ్యమైన పదార్థాలను మార్కెట్లో అందజేయటం జరుగుతుందని తెలిపారు. అనంతరం సొసైటీ అధ్యక్షులు, పాలకవర్గ సభ్యులతో సమావేశమై సంఘానికి పాలు పెంచి, సంఘాన్ని ఆర్థికంగా బలోపేతం చేసుకోవాలని సూచించి, తగు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో సంఘాల అధ్యక్షులు ఎర్ర రామారావు, మందడపు అశోక్‌కుమార్, తిరువూరు చిల్లింగ్ సెంటర్ మేనేజర్ టి. సాంబశివమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# 11న సీపీఐ ప్రజా గర్జన సభను జయప్రదం చేయండి: దండు



**సత్తుపల్లి, జూన్ 6, ప్రభాతవార్త:**

ఈనెల 11న కొత్తగూడెంలో లక్షమందితో జరిగే ప్రజా గర్జన సభను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ పిలుపునిచ్చారు. మంగళవారం సత్తుపల్లి మండల పరిధిలోని గంగారం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సామాన్య , పేద, మధ్యతరగతుల ప్రజల జీవితాలు అతలాకుతలం అవుతుందన్నారు. ఏమీ కొనలేని, తినలేని దుర్మార్గపు పరిస్థితి నెలకొందన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని రాబోయే ఎన్నికలలో కేంద్రంలో బీజేపీ మోడీని గద్దె దించడమే లక్ష్యంగా సీపీఐ పోరాడుతుందన్నారు. దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతందన్నారు. అదే విధంగా రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, పోడు భూములకు పట్టాలు, దళిత బంధు పథకం, రేషన్ కార్డులు, పెన్షన్లు తదితర సమస్యల సాధనకై పోరాడేందుకు ఈనెల 11న కొత్తగూడెంలో లక్ష మందితో జరిగే ప్రజా గర్జన సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ ప్రజా గర్జన సభకు సీపీఐ జాతీయ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కూనంనేని సాంబశివరావు, సీపీఐ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ కె. నారాయణ, సీపీఐ సీనియర్ నాయకులు కామ్రేడ్ చాడా వెంకటరెడ్డి, సీపీఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు కామ్రేడ్ చాడ వెంకటరెడ్డి, సీపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు కామ్రేడ్ భాగం హేమంతరావు, ప్రముఖ సినీ రచయిత వందేమాతరం శ్రీనివాస్, ప్రజా కళాకారుడు ఎమ్మెల్సీ గోరటి వెంకన్నలు పాల్గొంటున్న ఈ సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో లోయ నాగరాజు, సైదులు, వెంకటేశ్వరరావు, కృష్ణయ్య, సావిత్రి, లక్ష్మి, వెంకమ్మ, మల్లేశ్వరి, జయమ్మ, రాములమ్మ, పాపాయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# టీఆర్ఎస్‌ని తుంగలో తొక్కడం ఖాయం :మాజీ మంత్రి సంభాని



**పెనుబల్లి రూరల్, జూన్ఖ 6, ప్రభాతవార్త:**

బీఆర్ఎస్ పార్టీని, బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని తుంగలో తొక్కడం ఖాయమని టీపీసీస ఉపాధ్యక్షులు, మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ అన్నారు. హాత్ సే హాత్ జోడో యాత్రలో భాగంగా మంగళవారం మండలంలోని అగ్రహారం గ్రామంలో పార్టీ జెండా ఆవిష్కరించి రాహుల్ గాంధీ సందేశ పత్రాన్ని ఇంటింటికీ తిరుగుతూ అందజేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మాటల గారడితో తెలంగాణ ప్రభుత్వాన్ని మోసం చేసిందని, నిరుద్యోగులు, మహిళలు, రైతులు బీఆర్ఎస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని, తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని నిర్వీర్యం చేస్తానని కేసీఆర్ అనడం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నానని అన్నారు. వచ్చే ఎ న్నికలో బీఆర్ఎస్‌ను బంగాళాఖాతంలో కలపడం ఖాయమన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఏకకాలంలో రైతులకు రూ. 2 లక్షలు రుణ మాఫీ చేస్తామని, మహిళలకు రూ. 500 గ్యాస్ బండ ఇస్తామని, నిరుద్యోగులకు రూ.4 వేలు ఉద్యోగ భృతి ఇస్తామని, 18 సంవత్సరాలు దాటిన మహిళలకు ఎలక్ట్రిక్ స్కూటర్లు అందజేస్తామని ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు చెలికాని రాజబాబు, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు వంకాయలపాటి వెంకటేశ్వరరావు, రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి మనోహర్ నాయుడు, కొండూరు కిరణ్, దేశిని శ్రీనివాసరావు, బోగినేని రమేష్, మేకతొట్టి కాంతయ్య, బెల్లం కొండ సీతారాములు, పోతురాజు నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల బకాయిలను తక్షణమే విడుదల చేయాలి



**సత్తుపల్లి, జూన్ 6, ప్రభాతవార్త:**

మధ్యాహ్న భోజన కార్మికులకు రావాల్సిన బకాయిలన తక్షణమే విడుదల చేయాలని ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్న భోజనం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నిమ్మటూరి రామకృష్ణ కోరారు. మంగళవారం పట్టణంలోని విశ్వశాంతి స్కూల్‌లో మధ్యాహ్న భోజనం వర్కర్స్ యూనియన్ జిల్లా సర్వ సభ్య సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో రామకృష్ణ మాట్లాడుతూ 2022 -23 సంవత్సరానికి సంబంధించిన బిల్లులు కోడిగుడ్ల బకాయిలు తెలంగాణ రాష్ట్రం 9, 10 తరగతుల పిల్లలకు ప్రత్యేక మెనూ చార్జీలు మరియు కేసీఆర్ పెంచిన వేతనాన్ని ఏరియల్‌తో సహా విడుదల చేయాలని కోరారు. ఈనెల 12న పాఠశాలల పుణ ప్రారంభం సందర్భంగా పెండింగ్ బిల్లులు వేతనాలు విడుదల చేయాలని కోరారు. ఇప్పటికే కొన్ని ఏజెన్సీలలో గత సంవత్సరం కిరాణా షాప్ వద్ద కూరగాయల షాప్‌లు, వద్ద కోడిగుడ్ల షాపుల వద్ద బకాయిలు పెరిగిపోయి ఉన్నటు వంటి సందర్భంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి వీరికి కావాల్సిన బకాయిలు తక్షణమే విడుదల చేయాలని కోరారు. ఈ కార్యమ్రంలో తెలగారపు రామారావు, తడికమళ్ల యోబు, జరీనా, కృష్ణవేణి, కనకదుర్గ, శుక్కాయమ్మ, లక్ష్మి, పూచి సీత తదితరులు పాల్గొన్నారు.




## చెరువుల పండుగ స్థలాలను పరిశీలించిన అధికారులు



**కల్లూరు, జూన్ 06, ప్రభాతవార్త**

సాగునీటి దినోత్సవం సందర్భంగా చెరువుల పండుగ స్థలాలను బుధవారం అధికారులు పరిశీలించారు. సాగునీటి దినోత్సవం సందర్భంగా కల్లూరులోని ఎన్ఎస్‌పి కార్యాలయం ఆవరణలో సాగునీటి దినోత్సవం ఘనంగా జరిగేందుకు ఈ ఈ లక్ష్మీనారాయణ పరిశీలించారు. ఊరూరా చెరువుల పండుగ సందర్భంగా ఎస్సై రఘు, ఎంపిడిఓ రవికుమార్‌లను వారి సిబ్బందితో మండలంలోని 22 చెరువుల ఆవరణలో స్థల పరిశీలన చేశారు. సాగునీటి దినోత్సవంలో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొనేటట్లు చేయాలని, గ్రామీణ స్థాయిలో ఉన్న సొసైటీ సభ్యులకు, ప్రజలకు సూచించారు. నాడు, నేడు జరిగిన అభివృద్ధి, కరపత్రాల ద్వారా, మైక్ ద్వారా వివరించేందుకు సిద్ధమైనట్లు అధికారులు తెలిపారు.

## కొర్లగూడెంలో ఇళ్ళ స్థలాల పంపిణి



**కల్లూరు, జూన్ 06, ప్రభాతవార్త**

కల్లూరు మండల పరిధిలోని కొర్లగూడెం గ్రామంలో మంగళవారం పేద, నిరుపేదలకు ఇళ్ళ స్థలాలను తహశీల్దార్ బాబ్జి ప్రసాద్ పంపిణీ చేశారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా 54 ప్లాట్లకు గాను 97 దరఖాస్తులు, 51 మందికి ప్లాట్‌లను పంపిణీ చేసినట్లు తహశీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బైరెడ్డి నరసింహారెడ్డి, ఆర్ఐ స్టాలిన్, కార్యదర్శి శ్రీనివాసరావు, లబ్దిదారులు పాల్గొన్నారు. ఈ స్థలాలను అమ్మడం కాని, కొనటం కాని చేయరాదని లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఉత్కృష్ఠ సేవా పథకాన్ని అందుకున్న కానిస్టేబుల్ లక్ష్మీపతి



**పెనుబల్లి, జూన్ 06, ప్రభాతవార్త**

వీయం. బంజర్ పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్న వి. లక్ష్మీపతి బ్లూ కోల్డ్ కానిస్టేబుల్‌గా తనకు డయల్ 100 ద్వారా వచ్చిన కాల్స్, ఎన్నో ఫిర్యాదులను పరిష్కరిస్తూ గ్రామాలలో ప్రతి ఒక్కరితో మమేకమై వారికి సహాయం అందిస్తూ విధి నిర్వహణలో మంచి పేరు తెచ్చుకుని అధికారుల యొక్క మన్ననలను పొందిన లక్ష్మీపతికి పోలీస్ శాఖలో చేసిన సేవలకు గాను పై అధికారులకు గుర్తించి ఉత్కృష్ఠ సేవా పథకాన్ని మంగళవారం ఖమ్మం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా, ఖమ్మం సిపి సమక్షంలో అందుకున్నారు.

## దళిత, వికలాంగులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి

అనంతగిరి, జూన్ 6 (ప్రభాతవార్త)

మండల పరిధిలోని వాయిలసింగారం గ్రామానికి చెందిన దళిత, వికలాంగులకు ప్రభుత్వం ఇళ్ల స్థలాలు ఇప్పించాలని కోరుతూ మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు బాధితులు మాట్లాడుతూ గత 35 సంవత్సరాల క్రితం గ్రామంలో దళిత వికలాంగుల కోసం ప్రభుత్వం 11.92 ఎకరాల భూమిని ప్రభుత్వం కొనుగోలు చేసిందని తెలిపారు. అందులో 10,92 ఎకరాల వరకు ఇళ్ల పట్టాలు ఇచ్చారని, మిగతా ఎకరం భూమి సర్వే నెంబర్ 199లో మిగిలి ఉన్నందున అందులో అర్హులైన దళిత, వికలాంగు లైన తమకు ఇళ్ల స్థలాలు మంజూరు చేసి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గూడిపూరి లక్ష్మి, చిప్పల కనకమ్మ, గూడపూరి మోహన్ రావు, గల్లా పద్మ, వేమూరి రేష్మ, దాసరి సఫారాణి, బొడ్డుపల్లి సంపతి, శ్రీనివాసరావు, సుధాకర్, మాతంగి వజ్రమ్మ, మేళ్లచెరువు యేసుపాదం, గూడపూరి కళ్యాణరావు, గరిడేపల్లి వెంకన్న, షేక్ హుస్సేన్‌భీ, జితిన్, గోపయ్య, లక్ష్మి, కాంపాటి బాబు తదితరులు పాల్గొన్నారు.

## కుల వృత్తిదారులు ఆర్థిక సాయం కోసం దరఖాస్తులు చేసుకోవాలి


అనంతగిరి, జూన్ 6 (ప్రభాతవార్త)



మండలంలోని వెనుకబడిన తరగతుల్లో కుల వృత్తులైన రజక, నాయిబ్రాహ్మణ, విశ్వ బ్రాహ్మణ, శాలివాహన కులాల వారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించే లక్ష రూపాయల ఆర్థిక సహాయం కోసం నేటి నుండి మీ సేవా కేంద్రాల్లో ధరఖాస్తులు చేసుకోవాలని ఎంపిపి చుండూరు వెంకటేశ్వర్లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన వారు కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలతో పాటు ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ పాస్ బుక్, తెల్ల రేషన్ కార్డు, పాస్ ఫోటోలతో ధరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు.

## కొనసాగుతున్న కల్వర్టు నిర్మాణ పనులు

నడిగూడెం, జూన్ 6 (ప్రభాతవార్త)



మండలంలోని రామాపురం గ్రామ ప్రధాన రహదారిపై కల్వర్టు నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. 13-బి కొమరబండ మేజర్ కాలువకు అనుబంధంగా ఉన్న కాలువ రామాపురం గ్రామం మీదుగా నిర్మించారు. కాలువపై ఉన్న రోడ్డుకు ఇరువైపులా కల్వర్టును నిర్మించగా దెబ్బతిని రాకపోకలకు ఇబ్బందిగా మారింది. కల్వర్టుకు ఇరువైపులా ఇనుప తడకలు విరిగిపోయాయి. సింగిల్ రోడ్డు కావడంతో ప్రయాణం ఇబ్బందిగా మారింది. ఏ మాత్రం అజాగ్రత్తగా వాహనాలు నడిపినా కాలువలో పడిపోయే ప్రమాదం లేకపోలేదు. ఈ క్రమంలో గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు కల్వర్టు నిర్మాణం చేపట్టాలని అధికారులకు విన్నవించారు. నిధులు మంజూరు కావడంతో కొద్ది రోజులుగా పనులు కొనసాగుతున్నాయి. కల్వర్టును విస్తరించి వాహనాల రాకపోకలకు ఇబ్బంది లేకుండా నిర్మాణ పనులు చేస్తున్నారు. సాధ్యమైనంత తొందరలో పనులు పూర్తి అయితే రాకపోకలకు ఇబ్బంది తొలుగుతుంది.

## జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

మునగాల, జూన్ 6 (ప్రభాతవార్త)

ఈ నెల 10వ తేదీన నిర్వహించే జాతీయ లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ లోకేష్ యాదవ్ తెలిపారు. రాజీ పడదగిన కేసులను లోక్‌అదాలత్‌లో ఇరువర్గాలు రాజీ చేసుకోవడం ద్వారా కక్షిదారులకు విలువైన సమయం, డబ్బు ఆదా అవుతుందని ఆయన తెలిపారు. లోక్ అదాలత్‌లో యాక్సిడెంట్, ఫైటింగ్, చీటింగ్ కేసులతో పాటు చిట్‌ఫండ్ కేసులు, భూతగాదాలకు సంబంధించిన కేసులు, వివాహ బంధానికి సంబంధించిన, చిన్న చిన్న దొ ంగతనం కేసులతో పాటు అక్రమ రవాణా, పేకాట, లాక్‌డౌన్, ట్రాఫిక్ ఉల్లంఘన, గుట్కా తదితర కేసులు రాజీ చేసుకోవచ్చన్నారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

## విద్యతోనే అభివృద్ధి సాధ్యం



కామేపల్లి, జూన్ 6 (ప్రభాతవార్త):

బడిబాట కార్యక్రమంలో భాగంగా కామేపల్లి మండలం జోగ్గూడెం గ్రామంలో ఇంటింటా సర్వే, ర్యాలీ మంగళవారం నిర్వహించారు. విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలలో బడిఈడు కలిగిన పిల్లలను చేర్పించాలని కోరారు. విద్యకు సంబంధించిన ప్రభుత్వ ప్రోత్సాహకాలను వివరించారు. విద్యతోనే అభివృద్ధి సాధ్యం అన్నారు. బడిబాటను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సర్పంచ్ జర్పల భగవాన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గరికపాటి విద్యాసాగర్, ఉపాధ్యాయులు చిలుముల నాగయ్య, ఎస్ఎంసీ చైర్మన్ సునావత్ నందు, పంచాయితీ కార్యదర్శి ధరావత్ రమేష్, అంగన్వాడీ టీచర్ ఆదిలక్ష్మి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ప్రజాగర్జన సభను జయప్రదం చేయండి



కామేపల్లి, జూన్ 6 (ప్రభాతవార్త):

ప్రజా సమస్యల పరిష్కారం కోరుతూ ఈ నెల 11న కొత్తగూడెంలో సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజాగర్జన ప్రజా ప్రదర్శన, బహిరంగ సభను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ పిలుపు నిచ్చారు. ప్రజాగర్జనను జయప్రదం చేయాలని కోరుతూ కామేపల్లిలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. గత ఎన్నికలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలు నేటి వరకు అమలు కాలేదని అన్నారు. మళ్ళీ ఎన్నికలు దగ్గరకు వస్తున్న సమయంలో సాధ్యం కాని హామీలను ఇస్తూ ప్రజలను మరోకసారి మోసం చేయటానికి చూస్తున్నారని ప్రజలు అప్రమత్తంగా ఉండి మోస పోవద్దని అన్నారు. పోడు సాగుదారులందరికి పట్టాలు ఇస్తాం అని చెప్పి ఇప్పుడు అన్ని కోతలు పెట్టి మరోకసారి నిరాశపరుస్తున్నారన్నారు. అర్హులైన వారందరికి పోడు పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. ధరణి సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలని కోరారు. దళితబంధుతో పాటు గిరిజన బంధు, బీసీ బంధు అర్హులైన వారందరికి అమలు చేయాలని కోరారు. ఉమ్మడి జిల్లాలో అసంపూర్తిగా ఉన్న సాగు నీటి ప్రాజెక్టులు పూర్తి చేయాలని, ఆసరా పెన్షన్లు రూ. 3వేలు, వికలాంగులకు రూ. 5వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సింగరేణి పుట్టినిల్లు ఇల్లందు నుండి ఖమ్మం పట్టణంనకు 4వరుగుల రహదారి నిర్మించాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యురాలు, మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి ఉపూరి లతాదేవి, వైరా నియోజకవర్గ సీపీఐ ఇన్‌చార్జ్ యర్రా బాబు, సీపీఐ మండల కార్యదర్శి పుచ్చకాయల వెంకటేశ్వర్లు, మండల నాయకులు అమిరిబోయిన తిరపయ్య యాదవ్, మోసం యుంగధర్, భాగం వెంకయ్య, అమిరిబోయిన రజిత తదితరులు పాల్గొన్నారు.

## నివాళ్లు అర్పించిన ప్రవీణ్‌నాయక్

కామేపల్లి, జూన్ 6 (ప్రభాతవార్త) :



టీపీసీసీ ఉపాధ్యక్షులు వేం నరేందర్‌రెడ్డి అన్న వేం పురుషోత్తంరెడ్డి చిత్రపటానికి ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కామేపల్లి జడ్పిటిసి బానోత్ వెంకటప్రవీణ్‌కుమార్ నాయక్ మంగళవారం ఘనంగా నివాళ్లు అర్పించారు. వరంగల్ సీఎస్ఆర్ గార్డెన్స్ (పాపడమ్స్ బ్లూ), హంటర్ రోడ్, హనుమకొండలో నిర్వహించిన వేం పురుషోత్తంరెడ్డి దశదినకర్మలో ప్రవీణ్‌కుమార్ నాయక్ పాల్గొని నివాళ్లు అర్పించారు. ఆయన మృతి పట్ల తీవ్ర సంతాపంనువారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. రెడ్డి సేవలను కొనియాడారు.




## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోండి



నేలకొండపల్లి, జూన్ 6 (ప్రభాతవార్త):

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, నేలకొండపల్లి ఎంపిడివో కే.జమలారెడ్డి వెల్లడించారు. నేలకొండపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం అజయ్‌తండా గ్రామం నందు కంటి వెలుగు వైద్య శిబిరంను జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, అజయ్‌తండా గ్రామ సర్పంచ్ బాణోత్ పార్వతీశంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మి మాట్లాడుతూ నేటి నుంచి మూడు రోజుల పాటు గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించనున్నారని, అర్హులైన వారందరు కంటి పరీక్షలు చేయించుకోవాలని ఆమె చెప్పారు. ఎంపిడివో కే.జమలారెడ్డి మాట్లాడుతూ కంటి అద్దాలు అవసరమైన వారందరికి పంపిణీ చేస్తారని, కంటి ఆపరేషన్‌లు అవసరమైన వారిని ఖమ్మం ప్రభుత్వం హస్పిటల్‌కు పంపనున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఆర్.శ్రావణ్‌కుమార్, కంటి వెలుగు డాక్టర్ పాల్వాయి నిరోష, సిహెచ్‌వో చావ దుర్గ, ఎంపిహెచ్‌వోలు చంద్రశేఖర్, వీరన్న, పిఎంవో శోభన్‌బాబు, అజయ్‌తండా గ్రామ ఉపసర్పంచ్ తేజావత్ నాగేశ్వరరావు, ఏఎన్ఎంలు నాగమణి, స్వాతి, విజయ, అంగన్‌వాడీ టీచర్ చంద్రమ్మ, ఆశ కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## పిల్లల భవిష్యత్తులో వెలుగులు నింపేది చదువొక్కటే



కామేపల్లి, జూన్ 6 (ప్రభాతవార్త):

పిల్లల భవిష్యత్తులో వెలుగులు నింపేది చదువొక్కటే అని కామేపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.ఉమా శంకర్ అన్నారు. బడిఈడు కల్గిన పిల్లలందరిని తప్పకుండా ప్రభుత్వ బడిలో చేర్పించాలని కోరారు.

బడి బాట కార్యక్రమంలో భాగంగా ఎస్ఎంసీ చైర్మెన్ అమిరిబోయిన తిరపయ్య, ఉపాధ్యాయులు జింకల బంజర గ్రామంలో మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఉపాధ్యాయులు ఇంటింటి కివెళ్లి పిల్లలందరిని తప్పకుండా ప్రతి ఒక్కరు పాఠశాలలో చేర్పించాలని కోరుతూ కరపత్రాలు పంపిణీ చేస్తూ గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. తల్లిదండ్రులు పిల్లల్ని బడిలో చేర్పించడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని చైర్మన్ తిరపయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీకాంత్, హన్మంత్, ప్రపుల్ల కుమారి, మణిచెన్ కుమారి, శోభారాణి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టు పార్టీ కొరియర్ల అరెస్టు

**- జిలెటెన్ స్టిక్స్, కార్డెక్స వైర్, డిటోనేటర్లు, డ్రోన్, లేత్ మిషన్ స్వాధీనం**

**- వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ వినీత్**



**కొత్తగూడెం క్రైం, జూన్ 6 – ప్రభాతవార్త:** జిల్లాలోని చర్ల పోలీసులు, స్పెషల్ పార్టీ పోలీసులు, 141 బెటాలియన్ సిబ్బంది సంయుక్తంగా నిర్వహించిన వాహన తనిఖీల్లో భాగంగా చర్ల మండలం దేవనగరం సమీపంలో ముగ్గురు మావోయిస్టు కొరియర్లను అరెస్టు చేశారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ వినీత్ తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. చర్ల మండలం దేవనగరం గ్రామానికి చెందిన పూనెం నాగేశ్వరరావు, ఉంజుపల్లి గ్రామానికి చెందిన దేవనూరి మల్లికార్జున్‌రావు, బీజాపూర్ జిల్లా పామేడ్‌కు చెందిన వల్లేపోగుల ఉమాశంకర్‌లను అరెస్టు చేశారు. వీరు గత ఏడాది కాలంగా నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీ పామేడ్ ఏరియా కమిటీకి, మావోయిస్టు బెటాలియన్‌కు కొరియర్లుగా పనిచేస్తూ వారికి కావాల్సిన సామాగ్రిని అందజేస్తున్నారు. ఇదే క్రమంలో గత నాలుగు నెల క్రితం మావోయిస్టు పార్టీ నాయకుల ఆదేశాల మేరకు విజయవాడ నుంచి డ్రిల్లింగ్ మిషన్ కొనుగోలు చేసి సరఫరా చేశారు. ప్రస్తుతం పేలుడు పదార్థాలను డ్రోన్‌ను ఒక లేత్ మిషన్‌ను మావోయిస్టు పార్టీ నాయకుల ఆదేశాల మేరకు సరఫరా చేయడానికి వెళ్తూ పోలీసులకు పట్టుబడ్డారన్నారు. వీరి వద్ద నుంచి 10 జిలెటెన్ స్టిక్స్, 160 మీటర్ల కార్డెక్స్ వైర్, 5 ఎలక్ట్రికల్ డిటోనేటర్స్, 1 డ్రోన్, 1 లేత్ మిషన్‌లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిని సహించేది లేదని, ఇప్పటి వరకు చాలా మందిని జిల్లా పోలీసులు అరెస్టు చేయడం జరిగిందని అన్నారు. పట్టుబడిన వారి వద్ద నుంచి ఇప్పటి వరకు చాలా వస్తువులను స్వాధీనం చేసుకున్నామని అన్నారు. ఇలాంటి ఖరీదైన వస్తువులను, పేలుడు సామాగ్రిని కొనుగోలు చేయడానికి సిద్ధాంతాల పేరుతో అడవిలో తిరిగే నిషేధిత మావోయిస్టు పార్టీ నాయకులకు డబ్బులు ఎక్కడ నుంచి వస్తున్నాయని, ఏజెన్సీ ప్రాంత ఆదివాసీ ప్రజలను, కాంట్రాక్టర్లను బెదిరిస్తూ దౌర్జన్యంగా వారి వద్ద నుంచి డబ్బులు వసూలు చేసుకొని పబ్బం గడుపుకుంటున్నారన్నారు. అమాయక ఆదివాసీ ప్రజలు, మూగజీవాలు సంచరించే ప్రదేశాల్లో ల్యాండ్ మైన్స్, బూబి ట్రాప్స్ లాంటి ప్రమాదకర సామాగ్రిని అమర్చి వారి ప్రాణాలకు ముప్పు కలిగే విధంగా చేస్తూ నిషేధిత మావోయిస్టు పార్టీ నాయకులు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని, అలాంటి వారు తమ పనులను మానుకోవాలని, జనజీవన స్రవంతిలో కలవాలని కోరారు.



# అన్ని సమస్యలు పరిష్కరిస్తా

**-ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా**



**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 6:** అన్ని రకాల ప్రజా సమస్యలు పరిష్కరిస్తానని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పినపాక నియోజకవర్గంలోని ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలపై స్పందించి వెంటనే సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. త్వరగా సమస్యలు పరిష్కరానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. తొలుత తనను కలిసేందుకు వచ్చిన ప్రజలందరితో మాట్లాడి ఆయా గ్రామాల సమస్యలను తెలుసుకుని అన్ని సమస్యలు పరిష్కరిస్తానని తెలిపారు.

# గిరిజనులతో పాటు గిరిజన విద్యార్థులపై కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**-ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు**



**భద్రాచలం ప్రభాతవార్త:** మారుమూల అటవీ ప్రాంతాలలో నివసించే ఆదివాసి గిరిజనులలో కొండ రెడ్ల కుటుంబాలకు వారి జీవనోపాధికి అన్ని రకాల వసతి సౌకర్యాలు కల్పించడంతోపాటు విద్యార్థుల విద్యాపట్ల కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారిని చదివించడం జరుగుతుందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రూ అన్నారు. మంగళవారం ఐటీడీఏ కాన్ఫరెన్స్ హాల్లో గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాల, గురుకులం పాఠశాలల్లో పదవ తరగతి వరకు చదివిన కొండరెడ్ల విద్యార్థులకు ఇంటర్మీడియట్‌లో పివిటిజి పిల్లలకు హైదరాబాదులో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కళాశాలలో చేర్పించగా ఏడుగురు విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో పాసయ్యారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు వారిని అభినందిస్తూ సీఏ సెట్ రాసిన విద్యార్థినిలకు మంచి ర్యాంకు వస్తే వారి చదువుకు కూడా బెంగళూరు, ఢిల్లీ, బొంబాయి స్టేట్‌లో తప్పకుండా వారిని చేర్పించి, వారి విద్యాభివృద్ధికి అన్ని రకాల తోడ్పాటు అందిస్తామని అన్నారు. ప్రస్తుతం ఏడుగురికి ప్రోత్సాహం కింద రూ.10వేల అందజేయడం జరుగుతుందని అన్నారు. పాసైన వారిలో చిప్పల వైష్ణవి రెడ్డి, బండారు గుంపు గ్రామం ఇంటర్మీడియట్ హెచ్ఈసీలో 934 మార్కులతో కాలేజీ ఫస్ట్ వచ్చిందని, చిప్పాల రేణుక మద్దులమాడ గ్రామం హెచ్ఈసీలో 907 మార్కులతో కాలేజీ సెకండ్ వచ్చిందని, అలాగే ఉమ్మల అరుణ పుసుకుంట గ్రామం సీఈసీలో 791 మార్కులు, యాట్ల ధనలక్ష్మి తిరుమల కుంట ఎంపీసీలో 720 మార్కులు, ఉమ్మల రాజేశ్వరి సీఈసీలో 606 మార్కులు, ఉమ్మల గాయత్రి సీఈసీలో 520 మార్కులు, ఉమ్మల బుజ్జి రెడ్డి గూడెం గ్రామం సిఇసిలో 518 మార్కులతో పాసయ్యారని, వారితోపాటు వారి తల్లిదండ్రులను అభినందించి విద్యార్థుల చదువు కోసం ఐటీడీఏ ద్వారా అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని, పిల్లలను మాత్రం బాగా చదివించి వారి భవిష్యత్తును బంగారు బాటలో పయనించే విధంగా చూడాలని, తోటి విద్యార్థులు వీరిని స్ఫూర్తిగా తీసుకొని బాగా చదువుకొని మంచి ర్యాంకులతో పాస్ అవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ జనరల్, ఇన్చార్జి ఆర్సిఓ గురుకులం, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి డేవిడ్‌రాజ్, ఎసిఓ సురేష్‌బాబు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మన్యానికి వన్నె తెచ్చిన సిద్దు..

**-ప్రతిభకు పేదరికం అడ్డురాదు ..**

**-ఢీ 15 విజేత భద్రాద్రి ఏజెన్సీ వాసి**



**భద్రాచలం, ప్రభాతవార్త :** సమైఖ్యాంధ్ర ప్రదేశ్‌లో భద్రాచలం మండలంలో భాగమైన గొమ్ముకొత్తగూడెంనకు చెందిన పెనుబల్లి సిద్దు ఇటీవల ప్రముఖ ఛానల్ ఢీ 15 టైటిల్ విన్నర్‌గా నిలిచాడు. వివరాలలోకి వెళితే ముంపు మండలాలైన ఎటపాక మండలం గొమ్ముకొత్తగూడెం గ్రామానికి చెందిన ఆదివాసీ తెగకు చెందిన పెనుబల్లి సత్యనారాయణ, జయమ్మ దంపతుల ద్వితీయ పుత్రుడైన పెనుబల్లి సిద్దు ఈ టీవీలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఢీ 15 యావత్తు భారతదేశాన్ని ఉర్రూతలూగించే డ్యాన్స్ పోటీల్లో మొదటి నుండి అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించాడు. కొరియోగ్రాఫర్ సోమేష్ ఆధ్వర్యంలో అంచెలంచెలుగా మెట్టు ఎక్కుతూ ఏ ఎటువంటి ఒడుదుడుకులకు లోను కాకుండా మొదటి స్థానంలో నిలబడి ఢీ 15 టైటిల్‌తోపాటు రూ.70లక్షల పారితోషకాన్ని అందుకున్నారు. ఆదివాసీ కుటుంబంలో రోజువారీ కూలీ పని చేసి జీవనం సాగించే తల్లిదండ్రులైన సత్యనారాయణ, జయమ్మలకు ఇద్దరు కుమారులు కాగా అందులో రెండవ కుమారుడు అయిన సిద్దు ఆంధ్రప్రదేశ్‌లోని రాజమండ్రిలో డిగ్రీ విద్యను అభ్యసించి చిన్ననాటి నుండి నృత్య ప్రదర్శన పట్ల మక్కువను కలిగి ఉండడం వలన హైద్రాబాద్‌లోని డ్యాన్స్ మాస్టర్‌ల వద్దకు చేరి మెలకువలు నేర్చుకున్నాడు. ఢీ -15 పోటీలకు అభ్యర్థుల ఎంపిక కోసం నిర్వహించిన పరీక్షల్లో నెగ్గి ఢీ -15 పోటీలకు ఎంపికయ్యాడు. ఇంత బీద కుటుంబంలో ఏజెన్సీ ప్రాంతానికి చెందిన సిద్దు ఢీ -15 టైటిల్ విన్నర్ కావడం భద్రాచలం ఏజెన్సీ ప్రాంతానికే గర్వకారణమని ప్రముఖులు కొనియాడారు. సిద్దు తన స్వగ్రామంనకు విచ్చేస్తున్న సందర్భంగా భద్రాచలం బ్రిడ్జి సెంటర్ నుండి అభిమానులు, మిత్రులు, ఆదివాసీ సంఘాల నాయకులు,పట్టణ ప్రముఖుల స్వాగత ఆహ్వానాలతో భారీ ఊరేగింపుతో తన స్వగ్రామం అయిన ఎటపాక మండలం గొమ్ముకొత్తగూడెం చేరుకున్నాడు.